


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 01-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 227 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఎన్టీఆర్ భరోసా పేరుమార్పు

# వైఎస్ఆర్ పింఛను

- ఏపీలో పింఛను అర్హత వయస్సు కుదింపు
- సీఎం తొలి హామీకి సంబంధించిన జీవో జారీ



ఫైల్ ఫోటో..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ పింఛను కానుక పథకాన్ని ప్రారంభించింది. ఎన్టీఆర్ భరోసా పేరును వైఎస్సార్ పింఛను కానుకగా మార్చింది. పింఛనును రూ.2250లకు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన తొలి హామీకి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం జీవోను విడుదల చేసింది. జూన్ 1 నుంచి కొత్త పింఛను పథకం అమలులోకి రానుంది. వికలాంగులకు రూ.3వేలు, కిడ్నీ వ్యాధితో డయాలసిస్ చేయించుకుంటున్న బాధితులకు రూ.10వేలు పింఛనుగా ఇవ్వనున్నారు. వృద్ధాప్య పింఛనుకు అర్హత వయస్సును 65 నుంచి 60 ఏళ్లకు కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పెంచిన ఈ పింఛను మొత్తాన్ని జులై 1 నుంచి అందించనున్నారు.

### నేటి నుంచి శాఖల వారీగా సమీక్షలు

ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్.. రేపటి నుంచి శాఖల వారీగా సమీక్షలకు నిర్వహించనున్నారు. శనివారం ఉదయం ఆర్థిక, రెవెన్యూ శాఖలపై ఉన్నతాధికారులతో సమీక్షించనున్నారు. జూన్ తరువాయి 2లో..

# కొలువుదీరిన మోదీ కేబినెట్

## స్వతంత్ర హోదా మంత్రులు, సహాయ మంత్రుల ప్రమాణ స్వీకారం

హైదరాబాద్ : భారతదేశ 16వ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. 17వ లోక్‌సభలో 25 మంది కేబినెట్ మంత్రులుగా, 9 మంది స్వతంత్ర హోదా మంత్రులుగా, 24 మంది సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరందరికి శాఖలు కేటాయించారు.



### కేంద్ర మంత్రులు

నరేంద్ర మోదీ - ప్రధానమంత్రి, అణు శక్తి, అంతరిక్షంతో పాటు మంత్రులకు కేటాయించని ఇతర అన్ని శాఖలు
రాజ్‌నాథ్ సింగ్ - రక్షణ శాఖ
అమిత్ షా - హోం శాఖ
నితిన్ గడ్కరీ - రహదారులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు
సదానంద గౌడ - ఎరువులు, రసాయనాలు
నిర్మలా సీతారామన్ - ఆర్థిక శాఖ
రామ్ విలాస్ పాశ్వాన్ - వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాలు
నరేంద్ర సింగ్ తోమర్ - వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్
రవిశంకర్ ప్రసాద్ - న్యాయశాఖ, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్, ఐటీ
హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ - ఫుడ్ ప్రాసెసింగ్
థావర్‌చంద్ గహ్లోత్ - సామాజిక న్యాయశాఖ
సుబ్రమణ్యం జైశంకర్ - విదేశీ వ్యవహారాలు
రమేశ్ పోఖ్రియాల్ - మానవవనరుల శాఖ
అర్జున్ ముండా - గిరిజన వ్యవహారాలు తరువాయి 2లో..

### మహిళా మంత్రులు.. శాఖలు ఇవే..



ప్రధాని నరేంద్ర మోదీ కేబినెట్‌లో ఆరుగురు మహిళలకు చోటు దక్కింది.

ఇందులో ముగ్గురు కేంద్ర మంత్రులుగా కాగా, మరో ముగ్గురు సహాయ మంత్రులు. నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీ, హర్‌సిమ్రత్ కౌర్ బాదల్.. కేంద్రమంత్రులుగా ప్రమాణం చేశారు. సాధ్వి నిరంజన్ జ్యోతి, రేణుకా సింగ్ సరుతా, దేబోశ్రీ చౌదరి సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీ, హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ గత ప్రభుత్వ హయాంలో కూడా కేంద్ర మంత్రులుగా పని చేశారు. రేణుకా సింగ్ సరుతా, దేబోశ్రీ చౌదరి కొత్తవారు, తరువాయి 2లో..

## ఏపీ సీఎం జగన్‌తో డీజీపీ భేటీ

### శాంతిభద్రతలు, అధికారుల బదిలీపై చర్చ



అమరావతి: ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిని శుక్రవారం ఉదయం అమరావతిలో ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ కలిశారు. డీజీపీగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశాక గౌతమ్‌సవాంగ్ సీఎంతో భేటీ కావడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంతో పాటు ఐపీఎస్ అధికారుల బదిలీలపై డీజీపీతో సీఎం చర్చించినట్లు సమాచారం. సీఎంగా జగన్ ప్రమాణం చేసిన తర్వాత ముఖ్యమంత్రి తరువాయి 2లో..

## ముగిసిన స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగ ముగిసింది. వరంగల్, నల్గొండ, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల స్థానిక కోటా ఎమ్మెల్సీల స్థానాల ఉప ఎన్నిక కోసం తెరాస, కాంగ్రెస్ పార్టీలు ప్రధానంగా పోటీ పడ్డాయి. మొత్తం మూడు ఎమ్మెల్సీల పరిధిలో 2799 మంది ఓటర్లు ఉండగా.. 25 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగిన ఈ పోలింగ్‌లో ప్రాదేశిక సభ్యులు ఆయా పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 2గంటల వరకు 96.67 శాతం పోలింగ్ నమోదైంది. జూన్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. హన్మకొండలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి క్యాంపు నుంచి నేరుగా వచ్చిన ఎంపీటీసీ, జడ్పీటీసీలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల బరిలో మొత్తం 5మంది నిలవగా.. తెరాస నుంచి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి ఇనుగాల వెంకట్రామిరెడ్డితో పాటు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 902 మంది ఓటర్లు ఉన్నారు. ఎంపీలు పసునూరు దయాకర్, బండ ప్రకాశ్, తెరాస నేత కడియం తరువాయి 2లో..

## హోంశాఖ సహాయ మంత్రిగా కిషన్‌రెడ్డికి బాధ్యతలు



హైదరాబాద్: కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న సికింద్రాబాద్ ఎంపీ కిషన్‌రెడ్డికి శాఖ కేటాయించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయనకు హోం శాఖ సహాయ మంత్రి బాధ్యతలు అప్పగించారు.

సికింద్రాబాద్ నుంచి 62వేల పైచిలుకు మెజార్టీతో కిషన్‌రెడ్డి విజయం సాధించారు. 2004, 2009, 2014లో వరుసగా మూడు సార్లు గెలిచి తరువాయి 2లో..




## ఏపీ సీఎంఆర్‌ఎఫ్‌లో 42మంది తొలగింపు

- ఔట్ సోర్సింగ్ సిబ్బందిపై దృష్టి
- కీలక అధికారుల బదిలీ



హైదరాబాద్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కీలక అధికారులను మార్చిన వైకాపా ప్రభుత్వం.. తాజాగా ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిపై దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో సిఫార్సులతో అవసరానికి మించి నియమించిన 42 మంది సిబ్బందిని తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. దీనికి సంబంధించి సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం మెమో విడుదల చేశారు.

సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కీలక అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. డీజీపీగా ఉన్న ఆర్పీ ఠాకూర్ స్థానంలో విజిలెన్స్ డీజీగా ఉన్న గౌతమ్ సవాంగ్‌ను నియమించింది. దీంతో పాటు సీఎం కార్యాలయ అదనపు కార్యదర్శిగా ధనంజయరెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శిగా సోల్మన్ ఆరోఖ్యరాజ్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా రావత్, సీఎం ఓఎస్డీగా కృష్ణమోహన్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

## దేశ రక్షణకు ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటా

### నౌకాదళ చీఫ్‌గా కరంబీర్‌సింగ్ బాధ్యతలు



దిల్లీ: భారత నౌకాదళ అధిపతిగా అడ్మిరల్ కరంబీర్‌సింగ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో కరంబీర్ సింగ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 24వ నౌకా దళాధిపతిగా బాధ్యతలు తరువాయి 2లో..



# వయ్యారిభామల మొక్కలు అత్యంత ప్రమాదకరం : జిల్లా కలెక్టర్



విజయనగరం: జిల్లాలో డెంకాడ మండలం గుణుపూరు పేటలో పారిశుధ్యం, సీజనల్ వ్యాధులపై అవగాహన, మంచినీటి సరఫరా సతంతృప్తికరంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ కితాబు ఇచ్చారు. శుక్రవారం ఆకస్మికంగా పర్యటించిన ఆయన గుణుపూర్‌పేట గ్రామాన్ని పూర్తిగా సందర్శించి మురుగుకాల్వలు కూడా శుభ్రంగానే చేసారని, అయితే ఇక్కడ ఉన్న వయ్యారిభామల మొక్కలు అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. వీటివల్ల శ్వాసకోశ వ్యాధులు, కేన్సర్ ప్రబలుతాయని తెలిపారు.

ఈ మొక్కలపై ప్రజలకు అవగాహన లేదని, కేవలం మనుషులకే కాదు, పశువులకు కూడా వ్యాధులు ప్రబలే వయ్యారిబామల మొక్కలు వెంటనే తొలగించాలని ఆదేశించారు. పశువులు ఆ మొక్కలు తింటే గర్భం దాల్చే అవకాశం ఉండదని తెలిపారు. వెంటనే ఆ మొక్కలు వల్ల కలిగే ప్రమాదాలను కరపత్రాల రూపంలో ప్రజలకు తెలియజేక్ష్మిఆలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకముందు డెంకాడ ప్రాధిమిక ఆరోగ్యకేంద్రం పరిశీలించి సీజనల్ వ్యాధులపై వారు తీసుకుంటున్న చర్యలు, రోగుల నుంచి వివరాలు తీసుకకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి సత్యనారాయణ, ఎంపిడిఓ స్వరూపారాణి, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

## రామతీర్థ మృతి తెలుగు సాహితీరంగానికి తీరని లోటు

విజయనగరం: ప్రముఖ రచయిత, కవి, విమర్శకులు, అనువాదకులు, గేయ రచయిత, ప్రసంగ కర్త అయిన సుందర రాంబాబు (రామతీర్థ) మృతి తెలుగు సాహితీరంగానికి తీరని లోటు అని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణ, ఉపాధ్యక్షులు వెలమల శ్రీనివాసరావు, శారదాప్రసాద్, సహాయ కార్యదర్శి కాగుపాటి లక్ష్మి కిరణంలు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. నేడు ఆయన లేకున్నా సాహిత్య రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## శ్రీక్షేత్రమ్‌లో గజలక్ష్మికి ప్రత్యేక పూజలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామిదేవాలయంలో శుక్రవారం ఉదయం గజలక్ష్మికి ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ గజలక్ష్మికి స్నపనము, పంచామృత అభిషేకాలు, అర్చన గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 నుంచి ఆసెట్ కౌన్సెలింగ్

విజయనగరం:స్థానిక ఫూల్‌బాగ్‌లో ఉన్న మహారాజా పోస్ట్‌గ్రాడ్యుయేట్ కాలేజిలో ఆంధ్రవిశ్వఇద్యాలయం పిజి తరగతులకు ప్రవేశానికి జూన్ 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఆసెట్ మరియు ఆయిట్2019 సంవత్సరానికి మొదటి పరిశీలన, కౌనిఇ్సలింగ్ జరుగుతుందని కళాశాల సంచాలకులు భాస్కరరెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలనుండి ఈ కౌన్సిలింగ్ ఉంటుందని, విశ్వవిద్యాలయం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ర్యాంకుల వారీగా ధృవపత్రాలు పరిశీలిస్తారని తెలిపారు. విద్యార్ధులు వారి ఒరిజనల్ ధృవపత్రాలతో పాటు జెరాక్స్ పత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్టీసి వద్ద బస్ సౌకర్యం కల్పించామని 8.30 గంటలకు బస్సు ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు ఆచార్య వి.భాస్కర్‌రెడ్డి 9666573132, 9440119739 లేదా 08922-224295 నెంబర్లుకు సంప్రదించవచ్చని తెలిపారు.

## రామతీర్ధ మృతికి సిపిఎం సంతాపం

విశాఖపట్నం : విశాఖ నగరానికి చెందిన ప్రసిద్ధ కమి, రచయిత, సాహితీ విమర్శకులు, మొజయిక్ సాహితీ సంస్థ వ్యవస్థాపకులు ఎ.రామతీర్థ గారు ఆకస్మిక మృతికి సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ప్రగాడ సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాడ సానుబూతిని తెలియజేస్తుంది. విశాఖలో సాహితీవేత్తగా మంచిపేరు తెచ్చుకున్న రామతీర్థ గారి మృతి సాహితీ ప్రియులకు తీరనిలోటు. నిరంతర అధ్యయనశీలిగా అద్భుతమైన భావవ్యక్తీకరణతో వస్తువైవిద్యంతో తన కవిత్వం, గేయం, వ్యాసాలతో ప్రజలను అభ్యుదయభావాల వైపు ఆకర్షించేలా తనదైన ముద్రవేసుకున్నారు.

# మూడురోజులకు ఒకసారి నీటి సరఫరా

**మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ**



విజయనగరం : పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి ఇబ్బందులను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం పురపాలక సమావేశ మందిరంలో కౌన్సిల్ సాదారణ సమావేశం జరిగింది. ముందుగా మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ తోటపల్లి నీరు గడిగెడ్డ రిజర్వాయర్ ద్వారా చంపావతి ఊటబావులు వద్దకు శనివారం నాటికి చేరుకుంటుందని, దీంతో పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందన్నారు. ఇకపై 40 వార్డుల్లో ప్రణాళికా బద్ధంగా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు. కొళాయిలు ద్వారా నీరు సరఫరా కాని ప్రాంతాల్లో 12 వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామన్నారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎజెండాలోని పలు అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేసింది. పట్టణంలో రోడ్ల విస్తరణ కారణంగా షాపులు కోల్పోయిన బాధితులకు పురపాలక సంఘం నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్‌లలో షాపుల కేటాయింపు చట్టవిరుద్ధమని పలు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో పట్టణ ప్రణాళికా విభాగం తయారు చేసిన జాబితాను రెవిన్యూ విభాగం ద్వారా ప్రభుత్వానికి పంపించి, నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి కమిషనర్ మత్స్యరాజు, అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్లు శోభన్‌బాబు, హరిదాసు, ఎంహెచ్ఓ డా.దీపక్, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీ, మాజీ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, అధికార, విపక్ష కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రాహూల్‌గాంధీయే మా నాయకుడు: డిసిసి తీర్మానం



విజయనగరం : అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రాహూల్ గాంధీ కొనసాగాలని శుక్రవారం ఉదయం జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత సమావేశం తీర్మానించింది. డిసిసి అధ్యక్షులు యడ్ల ఆదిరాజు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఏఐసిసి అధ్యక్షులుగా రాహూల్‌గాంధీ బాధ్యతల్లో ఉండాలని ఏజండా ప్రవేశపెట్టగా సమావేశం ఆమోదం తెలిపింది. అనంతరం తీర్మానం చేశారు. సిడబ్ల్యుసి సమావేశంలో రాహుల్ తన రాజీనామా అంశాన్ని సమావేశంలో ఉంచిన నేపధ్యంలో ఇటు పార్టీ అటు దేశం అవసరాల దృష్యా రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉండాలని తెలిపారు.

# ప్రజలు శాంతియుతంగా ఉండాలంటే పోలీసులకు త్యాగాలు తప్పవు

**జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్**



విజయనగరం: పోలీసుశాఖకు 35 నుండి 40 సం॥లు ఎంతో క్రమశిక్షణతో విశిష్టమైన సేవలందించి, పోలీసు ఉద్యోగుల వృత్తి పట్ల వారి నిబద్ధతను కొనియాడారు. సమాజం శాంతియుతంగా ఉండాలంటే పోలీసు ఉద్యోగులు త్యాగాలు చేయక తప్పదని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఎస్పీ కార్యాలయ పర్యవేక్షకులు దుంగి జగదీశ్వరరావు,మక్కువ ఎఎస్ఐ గంటా గౌరీ శంకరరావు విజయనగరం రూరల్ ఎఎస్ఐ గెళ్ళా అప్పారావు పోలీసు కంట్రోల్ రూం ఎఎస్ఐ తెన్నేటివెంకట సూర్య నాగేశ్వరరావు ఆర్మ్‌డ్ రిజర్వు విభాగానికి చెందిన ఎఆర్ఎస్ఐ సారా తిరుపతిరావు , ఎఆర్‌హెచ్‌సిలు పాకలపాటి నారాయణమూర్తి రాజు , నాళ్ళం ముద్దుకృష్ణ మరియు హోంగార్డు షేక్ గౌస్‌బాబులకు జిల్లా పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం "ఆత్మీయ వీడ్కోలు" పలికారు. ముఖ్య అతిధిగా ఆయన హాజరయ్యారు. పోలీసులు 24 గం॥లు విధులు నిర్వహిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో కాలాతీతంగా నిరంతరం పని చేస్తుంటారన్నారు. ఇటువంటి సమయంలో వారి కుటుంబ బాధ్యతలను వారి భార్యలు చేపట్టి, పోలీసు కుటుంబాలకు వెన్ను, దన్నుగా లుస్తున్నారన్నారు. నిరంతరంసమస్యలతోను, ఒత్తిడితోను, ఎటువంటి క్రమశిక్షణా చర్యలు లేకుండా తమ సర్వీసులను ముగించడం అందరికీ సాధ్యం కాదన్నారు. విధులతో నిరంతరం శ్రమించి, ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు ఉద్యోగుల ఇకపై తమ ఆరోగ్యం పట్ల, కుటుంబ సభ్యుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విధుల నుండి విరమణ పొందినప్పటికే సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు మాట్లాడుతూ పోలీసు ఉద్యోగులు క్రమశిక్షణతో పనిచేస్తార న్నారు.పోలీసు కుటుంబాల్లో వారి భార్యలు కుటుంబ బాధ్యతలు చేపట్టి, పిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం వలన నేడు పోలీసు పిల్లలు మంచి వృద్ధిలోకి వస్తున్నారని అన్నారు.అనంతరం, ఉద్యోగ విరమణ చేసిన పోలీసు కుటుంబంలోని దంపతులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నూతన వస్త్రాలను, పండ్లు, సాలువలు,పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి, వీడ్కోలుపలికారు. అదే విధంగా పోలీసు ఉద్యోగులకోఆపరేటివ్ సొసైటీ తరుపున కార్యదర్శి నీలకంఠం నాయుడు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా కోఆపరేటివ్ సభ్యత్వం కలిగిన ఉద్యోగులకు జ్ఞాపికలు, చెక్‌లను అందజేసారు. ఎస్పీ కార్యాలయ ఉద్యోగులు తమ కార్యాలయ పర్యవేక్షకులు జగదీశ్వరరావును మినిస్టీరియల్ అసోసియేషన్ తరుపున ఘనంగా సత్కరించి, జ్ఞాపికలును అందజేసారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసులు మాట్లాడుతూ పోలీసుశాఖ తరుపున ఎస్పీ గారు తమకు వీడ్కోలుపలకడం, సన్మానించడం తమ జీవితంలో ఎన్నటికీ మరువలేమని, జిల్లా ఎస్పీ గార్కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సి.ఎం. నాయుడు, ఎఆర్ డిఎస్పీ ఎల్ శేషాద్రి, సిసిఎస్ డిఎస్పీ జె. పాపారావు, డిసిఆర్‌బి సిఐ వి. వెంకటప్పారావు, ఎస్పీ సిఐ జి. రామకృష్ణ, విజయనగరం రూరల్ సిఐ రమేష్, ఆర్‌ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, ఆఫీసు సూపరింటెండెంట్‌లు శ్రీనివాసరావు, చంద్రశేఖర్, గోపీనాధ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం నాయకులు, పలువురు ఆర్ఎస్‌ఐలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీసుసిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# కొలువుదీరిన మోదీ కేబినెట్

కొలువుదీరిన కొత్త క్యాబినెట్

స్మృతి ఇరానీ - మహిళా శిశు సంక్షేమం, జౌళి

హర్షవర్ధన్ - ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ

ప్రకాశ్ జవదేకర్ - అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ, ఐ అండ్ బీ

పీయూష్ గోయల్ - పరిశ్రమలు, వాణిజ్యం, రైల్వేలు

ధర్మేంద్ర ప్రదాన్ - పెట్రోలియం, ఉక్కు

ముక్తార్ అబ్బాస్ నఖ్వీ - మైనార్టీ వ్యవహారాలు

ప్రహ్లాద్ జోషి - పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనులు

మహేంద్రనాథ్ పాండే - నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రైన్యూర్ షిప్

అరవింద్ సావంత్ - భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థలు

గిరిరాజ్ సింగ్ - పాడి, పశుగణాభివృద్ధి, ఫిషరీస్

గజేంద్ర సింగ్ షెకావత్ - జలవనరులు(జల్ శక్తి)

సహాయ మంత్రులు (స్వతంత్ర హోదా)

సంతోష్ కుమార్ గాంగ్వర్ - శ్రామిక, ఉపాధి కల్పన శాఖ

ఇంద్రజిత్ సింగ్ - ప్రణాళిక, గణాంక శాఖ

శ్రీపాద యశో నాయక్ - ఆయుష్, డిఫెన్స్ శాఖ సహాయమంత్రి

జితేంద్ర సింగ్ - సిబ్బంది వ్యవహారాలు, అణు ఇంధన శాఖ, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాలు, పీఎంవో సహాయ మంత్రి, కిరణ్ రిజిజు - క్రీడలు, యుజవన, మైనార్టీ వ్యవహారాలు

ప్రహ్లాద్ సింగ్ పటేల్ - సాంస్కృతిక పర్యాటక శాఖ

రాజ్ కుమార్ సింగ్ - విద్యుత్, సంప్రదాయేతర విద్యుత్, నైపుణ్యాభివృద్ధి

హర్దీప్ సింగ్ పూరి - గృహ నిర్మాణం, విమానయానం, వాణిజ్య పరిశ్రమల శాఖ

మన్ సుఖ్ మాండవ్య - షిప్పింగ్, రసాయనాలు, ఎరువులు

సహాయ మంత్రులు, ఫగన్ సింగ్ కులస్తే - ఉక్కు శాఖ సహాయ మంత్రి

అశ్వినీ కుమార్ చౌబే - ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి

అర్జున్ రామ్ మేఘవాల్ - పార్లమెంటరీ వ్యవహారాలు, భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థలు సహాయమంత్రి , జనరల్ వీకే సింగ్ - రహదారులు, రవాణా శాఖ సహాయ మంత్రి

కిషన్ పాల్ - సాంఘిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి

రావు సాహెబ్ దాన్వే - వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ సహాయ మంత్రి

కిషన్ రెడ్డి - హోంశాక సహాయ మంత్రి

పురుషోత్తమ్ రూపాలా - వ్యవసాయం, రైతు సంక్షేమం సహాయ మంత్రి

రాందాస్ అథవాలే - సాంఘిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి

సాధ్వి నిరంజన్ జ్యోతి - గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి

బాబులు సుప్రియో - అటవీ పర్యావరణ శాఖ సహాయ మంత్రి

సంజీవ్ కుమార్ బల్యాన్ - పాడి, పశుగణాభివృద్ధి, ఫిషరీస్ సహాయ మంత్రి

ధోత్రే సంజయ్ శ్యామ్ రావు - మానవ వనరుల అభివృద్ధి, కమ్యూనికేషన్ సహాయ మంత్రి

అనురాగ్ సింగ్ ఠాకూర్ - ఆర్థిక శాఖ, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయమంత్రి

సురేశ్ చిన బసప్ప - రైల్వే శాఖ సహాయ మంత్రి

నిత్యానంద్ రాయ్ - హోంశాఖ సహాయ మంత్రి

రతన్ లాల్ కఠారియా - జలవనరులు, సాంఘిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి

వి. మురళీధరన్ - విదేశీ వ్యవహారాలు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి

రేణుకా సింగ్ సరూత - గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి

సోమ్ ప్రకాశ్ - పరిశ్రమలు, వాణిజ్య శాఖ సహాయ మంత్రి

రామేశ్వర్ తేలి - ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ శాఖ సహాయ మంత్రి

ప్రతాప్ చంద్ర సారంగి - సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ఫిషరీస్ శాఖ సహాయ మంత్రి

కైలాస్ చౌదరి - వ్యవసాయం, రైతు సంక్షేమం సహాయ మంత్రి

దేబోశ్రీ చౌదరి - మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి

## మహిళా మంత్రులు.. శాఖలు ఇవే..

కాగా సాధ్వి నిరంజన్ జ్యోతి గత ప్రభుత్వంలో సహాయ మంత్రిగా సేవలందించారు. గత ప్రభుత్వంలో ఏడుగురు మహిళలు కేంద్ర మంత్రులుగా పని చేశారు.

నిర్మలా సీతారామన్ - ఆర్థిక శాఖ, కార్పొరేట్ వ్యవహారాల శాఖ

స్మృతి ఇరానీ - మహిళా, శిశు సంక్షేమం, జౌళి శాఖ

హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ - ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ శాఖ

సాధ్వి నిరంజన్ జ్యోతి - గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి

రేణుకా సింగ్ సరుతా - గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి

దేబోశ్రీ చౌదరి - మహిళా, శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి

## వైఎస్ఆర్ పింఛను

3న ఉదయం విద్యాశాఖ, మధ్యాహ్నం నుంచి జలవనరుల శాఖ, జూన్ 4న ఉదయం వ్యవసాయ అనుబంధ రంగాలపై.. అదే రోజు మధ్యాహ్నం గృహనిర్మాణం, జూన్ 6న సీఆర్డీఏపై జగన్ సమీక్షించనున్నారు. మరోవైపు జూన్ 8న జగన్ సచివాలయానికి రానున్నారు. ఉదయం 8.39 గంటలకు సచివాలయం మొదటి బ్లాక్‌లో ఉన్న తన ఛాంబర్‌లో అడుగుపెట్టనున్నారు. అదే రోజు మంత్రివర్గ విస్తరణ చేపట్టే అవకాశముంది. సచివాలయం పక్కనున్న స్థలంలో మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించాలని యోచిస్తున్నారు. ప్రమాణస్వీకారం పూర్తయిన వెంటనే మొదటి కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## ఏపీ సీఎం జగన్‌తో డీజీపీ భేటీ

కార్యాలయంలో పనిచేసే నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సీఎంకు ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న సతీశ్‌చంద్రతో పాటు జి.సాయిప్రసాద్, ఎం.గిరిజాశంకర్, ఏవీ రాజమౌళి బదిలీ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని సీఎస్ స్పష్టం చేశారు.

### హోంశాఖ సహాయ మంత్రిగా కిషన్‌రెడ్డికి బాధ్యతలు

హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు. 2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ, ఆతర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. కిషన్‌రెడ్డికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవి రావడంతో భాజపా శ్రేణులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముగిసిన స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

శ్రీహరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. నల్గొండ జిల్లాలో స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 7కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1086 మంది ఓటర్లు ఉన్నారు. తెరాస తరపున తేరా చిన్నపురెడ్డి, కాంగ్రెస్ తరపున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి పోటీలో ఉన్నారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ లింగయ్య యాదవ్, భువనగిరిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కోదాడలో ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఓటు వేశారు. ప్రత్యర్థి పార్టీలు ప్రలోభాలకు గురిచేస్తాయనే కారణంతో ఓటర్లు క్యాంపు నుంచి నేరుగా బస్సులో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.

నల్గొండ క్లాక్‌టవర్ వద్ద స్వల్ప ఉద్రిక్తత

నల్గొండ క్లాక్‌టవర్ కూడలిలో తెరాస, కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం నినాదాలు చేసుకున్నారు. క్లాక్‌టవర్ కూడలిలో కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెరాస ఎమ్మెల్యే కంచెర్ల భూపాల్‌రెడ్డి తారసపడ్డారు. నేతల్ని చూసిన ఇరువర్గాల కార్యకర్తలు పరస్పరంనినాదాలు చేసుకున్నారు. పరిస్థితి చేయిదాటకుండా పోలీసులు కార్యకర్తల్ని చెదరగొట్టారు. ఉమ్మడి రంగారెడ్డిలో మొత్తం 811 మంది ఓటర్లు ఉండగా.. వారికోసం ఎనిమిది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తెరాస నుంచి పట్నం మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ తరపున కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి బరిలో ఉన్నారు.

## దేశ రక్షణకు ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటా

స్వీకరించడం గౌరవంగా భావిస్తున్నాను. నాకంటే ముందు ఈ పదవి చేపట్టిన వారంతా నావికాదళాన్ని పటిష్ఠపరచడానికి, ఉన్నత శిఖరాలకు చేర్చడానికి ఎంతో కృషి చేశారు. వారి కృషిని కొనసాగిస్తూ.. దేశ రక్షణకు పాటుపడతాను. జలమార్గంలో వచ్చే ఎలాంటి ముప్పునైనా సమర్థంగా ఎదుర్కొంటాను అని కరంబీర్ సింగ్ తెలిపారు. అలాగే భారత నావికాదళానికి సునీల్ లాంబా అందించిన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా సునీల్ లాంబా మాట్లాడుతూ.. గత మూడేళ్ళుగా నావికా దళాధిపతిగా సేవలందించే అవకాశం లభించినందుకు గర్వపడుతున్నా. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనడానికి నావికాదళం నిత్యం అప్రమత్తతో ఉంటుంది. అన్ని విధాలుగా సమర్థుడైన కరంబీర్ సింగ్‌కు బాధ్యతలు అప్పగించడానికి సంతోషిస్తున్నాను అని వ్యాఖ్యానించారు. అంతకుముందు.. సీనియర్‌నైన తనను కాదని కరంబీర్‌ను నేవీ చీఫ్‌గా నియమించడంపై వైస్ అడ్మిరల్ బిమల్ వర్మ రక్షణశాఖకు అభ్యంతరం తెలిపారు. రక్షణశాఖ దీన్ని తోసిపుచ్చడంతో సైనిక దళాల ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. మే 22న విచారణ చేపట్టిన ట్రైబ్యునల్.. నౌకాదళ ప్రధానాధికారి నియామక ప్రక్రియ ఎలా చేపట్టారో మే 29లోగా వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. గడువులోగా కేంద్రం ఆ వివరాలు ఇవ్వకపోవడంతో ఈ పిటిషన్‌పై విచారణను జులై 17కు వాయిదా వేసింది. దీంతో నౌకాదళ ప్రధానాధికారిగా కరంబీర్‌సింగ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

## ప్రకృతిని పెంపొందించడం ద్వారా మానవుని ఆరోగ్యం, మనుగడ భద్రం



సింహాచలం :72 వ వార్డు పరిధి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా శిభిరంలో భాగంగా మొక్కలు నాటి వాటిని భూమిపై పెంచడం ద్వారా మానవుని ఆరోగ్యం భూమిపై మనుగడ సాధించవచ్చని ప్రకృతి ప్రేమికుడు మూలికా వైద్యుడు డా:సోమిరెడ్డి విద్యార్థులనుద్దేశించి తెలిపారు .

ఈ సంధర్భంగా ప్రకృతిని ప్రతీ ఒక్కరు ప్రేమించాలని మొక్కలను పెంచడం ద్వారా ఆ మొక్కలలోని ఔషధ గుణాల ద్వారా అనేక రోగాలు తగ్గించుకోవచ్చునని కొన్ని మొక్కలు ద్వారా మనలో బలం తేజస్సు పెరుగుతాయని అంతేకాక కొన్ని మొక్కలు ద్వారా ప్రాణాంతకమైన కేన్సర్లను కూడా నయం చేయవచ్చునని విద్యార్థులను తలో వృక్షంపేరు చెప్పమని దానివలన కలిగే ఉపయోగాలు చెప్పడంతో విద్యార్థులు ఆశ్చర్యపోయారు. పర్యావరణ ప్రేమికుడు ఆర్ .మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతివొక్కరు పర్యావరణాన్ని కాపాడాలని మొక్కలు నాటి వాటిని కాపాడడం ద్వారా అవి మానవాళి మనుగడకు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పూలతో, ఆకులతో బోకేలు చేయడం నేర్పించి క్విజ్ కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి పి వీ ఎన్ రాజు ,విశ్రాంతి ఆరోగ్యాధికారి బీ వీ రాజేంద్రప్రసాద్ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒ కుమార్తె వివాహానికి పలువురు హాజరు



నర్సీపట్నంః నర్సీపట్నం ఎంపిడిఒ రమణబాబు కుమార్తె వివాహానికి నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ, అప్పలనాయుడు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు. ఎంపిపి సుకల రమణమ్మ అప్పలనాయుడు దంపతులు వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బందితో పాటు ఏఐటియుసి జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం మోదీ కృషి

కొయ్యూరుః బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం దేశ ప్రధాని నరేంద్రమోది కృషి చేస్తున్నారని బిజెపి నాయకులు, కేంద్ర కాఫు బోర్డు సభ్యులు లోకుల గాంధీ అన్నారు. ప్రధాని ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని కినపర్తి పంచాయతీ గాదిగుమ్మి వద్ద బిజెపి నేతలు సంబరాలు నిర్వహించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జగన్మోహనరెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి ప్రధాని పూర్తి సాయం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కూడా నూకరాజు, ఓబిసి మోర్చ అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు, జిల్లా గిరిజన మోర్చ నాయకులు అరిమెల రాజు, వీరబాబు, నూకరాజు, చంద్రరావు ముఖ్య కార్యకర్తలు పాల్గన్నారు.

## స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

రోలుగుంటః ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవోపిఆర్‌డి మల్లిఖార్జునరావు తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దీనిలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి వి.కృష్ణకుమారి కులాల వారీగా ఓటరు జాబితాలు తయారు చేసే ప్రక్రియను ఆయా మండలాల ఈవోపిఆర్‌డిలకు అప్పగించినట్లు తెలిపారు. మండలంలో గల అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద కులాల వారీగా ఓటరు జాబితాలను ప్రదర్శించామన్నారు. వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభ్యర్థుల నుంచి ఎఫ్2, 3, 4 ఫారాలను వచ్చే నెల 1 నుంచి 3వ తేదీ వరకూ స్వీకరిస్తామని, వాటిని 4 నుంచి 10 వరకూ పరిశీలించి ఆయా గ్రామాల్లో అదే నెల 11 నుంచి 15వ తేదీ వరకూ గ్రామసభలు నిర్వహించి అభ్యంతరాలు సవరించి ధృవపరుస్తామని వివరించారు.

## విద్యార్థుల కోసం పాఠ్య పుస్తకాలు సిద్ధం

గొలుగొండ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో పంపిణీ చేసేందుకు 20వేల పాఠ్య పుస్తకాలు ఎంఆర్‌సి కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయని ఇన్‌చార్జ్ ఎంఇఒ అమృతకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలు పున:ప్రారంభమైన తర్వాత వీటిని విద్యార్థులకు అందిస్తామన్నారు. అదే విధంగా బడికొస్తా పథకంలో భాగంగా బాలికలకు పంపిణీ చేసేందుకు ఎంఇఒ కార్యాలయానికి సైకిళ్లు చేరాయన్నారు.

### క్రాష్ ప్రోగ్రాం జూన్‌లోశ్రీజూ కొనసాగింపు

నర్సీపట్నం : తాగునీటి బోర్లన్నీ సక్రమంగా పని చేసేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు క్రాష్ ప్రోగ్రాం జూన్ నెలలోనూ కొనసాగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ డిఈఈ రామస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో నర్సీపట్నం నియోజకవర్గంలో వేసవి కార్యాచరణ అమలుకు కలెక్టర్ రూ.121లక్షలు మంజూరు చేశారని, దీంతో బోర్లు, మంచినీటి పథకాల మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.

# హౌసింగ్ కాలనీల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధవహించండి

- నాలుగవ జోన్ 34వ వార్డు శివశంకర రజక కాలనీ సందర్శన
- గెడ్డలు, కాలువలను డీసిల్ట్ చేసి శుభ్రపరచండి
- గృహాలతో బాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి
- కాలనీ వాసులు ముందుకు రాకుంటే వాటర్, డ్రైయిన్ కట్
- అనధికార ఆక్రమణలు లేకుండా చూడండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: హౌసింగ్ కాలనీల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర పర్యటన సందర్భంగా నాలుగవ జోన్ 34వ వార్డు శివశంకర రజక కాలనీని శుక్రవారం సందర్శించారు. కాలనీ అంతా చెత్త, చెదారాలు, పనికి రాని వస్తువులతో నిండి దోమల ఉత్పత్తికి, ఇల్లు, ఇంటి పరిసరాలు ఇంత చెత్తగా ఉంటే వ్యాధులు రాకుండా ఉంటాయా అని ప్రశ్నించారు. తక్షణం ఇల్లు, ఇంటి పరిసరాలలోని చెత్త, పనికిరాని వస్తువులు తొలగించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కాలనీ అధ్యక్షుని పిలచి పరిసరాలు పరిశుభ్రపరచాలని లేకుంటే వాటర్ కనెక్షన్, మురుగునీటి కనెక్షన్ కట్‌చేస్తామని హెచ్చరించారు. మురుగు ప్రవహించేలా చూడాలని పేర్కొన్నారు. కాలనీ కి చెందిన రెండు బ్లాకుల మధ్య చెత్త, చెదారం, మురుగుతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వివరించగా తక్షణం చర్యలు తీసుకొంటామని వెల్లడించారు. గ్రీన్ బెల్ట్‌లో అనధికార ఆక్రమణలు గమనించి ఎటువంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా చూడాలని ఏసిపి రామలింగేశ్వరరెడ్డి, జోనల్ కమిషనర్ రమణమూర్తిని ఆదేశించారు. యుజిడి లైన్లు వేయాలని, బ్రీడింగ్ పాయింట్స్ లేకుండా చూడాలని పేర్కొన్నారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏసిపి రామలింగేశ్వరరెడ్డి, ఏ.యం.ఓ.హెచ్ రాజేష్, ఇఇ నరశింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జీవితమే సఫలము ..

**సినీ సంగీత విభావరి 2న .. హాజరు కానున్న సాలూరు కోటి, మాజీ మంత్రి గంటా**
**పోస్టర్ ఆవిష్కరించిన ఎయు విసి నాగేశ్వరరావు**



విశాఖపట్నంః ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, కె.జె.ఆర్. మ్యూజిక్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 2న ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత, సాహితీ విశ్లేషకులు గంటి మురళి షష్టిపూర్తిని పురస్కరించుకొని 'జీవితమే సఫలము' శీర్షికన సినీ సంగీత దర్శకులు సాలూరు కోటి నేతృత్వంలో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు కె.జె.ఆర్. కల్చరల్ అకాడమీ అధ్యక్షులు కె. రమేష్ పట్నాయక్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు నివాసంలో కార్యక్రమ వివరాలతో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. అనంతరం కె.రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ ఈ నెల 2న సాయంత్రం 6 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో జరగనున్న సంగీత విభావరిలో వివిధ టివి ఛానెల్స్‌లో ప్రసారమైన 'పాడుతా తీయగా', 'బోల్ బేబీ బోల్'లలో తమ గాన మాధుర్యంతో ఓలలాడించిన గాయకులతోపాటు సంగీత దర్శకులు కోటి గానం చేస్తానన్నారు. ఈ సందర్భంగా రచయిత, వ్యాఖ్యాత, సాహితీ విశ్లేషకులు గంటి మురళిని ఘనంగా సత్కరించనున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, సినీ సంగీత దర్శకులు కోటి, ఎయు విసి జి.నాగేశ్వరరావు, సెంచూరియన్ యూనివర్సిటీ విసి జి.ఎస్.ఎన్.రాజు తదితరులు హాజరవుతారని చెప్పారు.

సంగీతప్రియులు యావన్మంది విచ్చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో వికసం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావులు పాల్గొన్నారు.

## సాయినాథ్ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు




డాబాగార్డెన్స్ : ఈ నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు హనుమంతవాక జంక్షన్, విమ్స్ హాస్పటల్ ఎదురుగా నిర్మించి ఉన్న సద్గురు శ్రీ సాయినాథ్ మహారాజ్ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ పేరం జయశీల రావు పేర్కొన్నారు .

శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో జయశీల రావు మాట్లాడుతూ ఈ ఆలయానికి సీనియర్ ఐపీఎస్ అధికారి బి.వి. రమణ కుమార్, ఉదయలక్ష్మిల సహాయ సహకారాలు ఎంతో ఉందన్నారు. వారి ఆధ్వర్యంలోనే ఈ ఆలయం నిర్మించామన్నారు. ఆదివారం సాయిబాబాకు పంచామృతాభిషేకం, అలంకరణ, సంస్థాన పూజ, మధ్యాహ్న హారతి, ప్రసాద వితరణ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ నాలి శేషు కుమార్ మాట్లాడుతూ సోమవారం కాకడ హారతి, ప్రసాద వితరణ, అన్నమయ్య సంకీర్తన, 4వ తేదీన సుమారు 5 వేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు నగరానికి చెందిన ప్రముఖులు అందరినీ ఆహ్వానించామన్నారు. భక్తులు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. సమావేశంలో ఆలయ కమిటీ ఆర్గనైజర్ నాలి నాగార్జున పాల్గొన్నారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలు కోట.శ్రీను, కొంపెల్ల.మూర్తి, కుచిబోట్ల. ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో ఎం.వి.సురేష్ బాబు, ఏసి ఈరంకి.జగన్నాధరావు,పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు,ఈవో సీసీ గణపతి,ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

# క్రీడా స్ఫూర్తిని కొనసాగించండి


**శ్రీకాకుళం జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి బి శ్రీనివాస్ కుమార్**



శ్రీకాకుళంః శ్రీకాకుళం రూరల్ మండలంలో గల పెద్ద పాడు గ్రామంలో శుక్రవారం జిల్లాస్థాయి కుస్తీ పోటీలు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా క్రీడా శాఖ అధికారి అయిన బి శ్రీనివాస్ కుమార్ ,క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమేనని , కానీ క్రీడల్లో గెలిచినా ఓడిపోయినా ఒకే విధముగా ఫలితం స్వీకరించాలని తెలిపారు, అనంతరము జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి , వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ గౌరవ అధ్యక్షులు అయిన ఈ సుందర రావు మాట్లాడుతూ పూర్వము నుంచి పెదపాడు గ్రామంలో అనేకమంది కుస్తీ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు సంపాదించారని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా కుస్తీ పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు అందరకు అభినందించారు. అనంతరము పోటీలను శ్రీకాకుళం జిల్లా సంఘ అధ్యక్షులు అయిన బి. అసిరి అప్పుడు ప్రారంభించారు. ఈ పోటీలలో సుమారుగా శ్రీకాకుళం జిల్లా వివిధ ప్రాంతాల నుంచి 30 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు . అనంతరము ఈ పోటీలో పాల్గొని గెలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 4, 5 తారీఖున పిఠాపురంలో జరుగనున్నట్లు జిల్లా కుస్తీ ఆటలకు డి .ఎస్. ఏ . కోచ్ అయినా బి .గోవిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడైన గుండ బాల మోహన్, అధిక సంఖ్యలో క్రీడాకారులు, గ్రామ పెద్దలు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య, ఉపాధి రంగాల ఎంపిక విద్యార్థులకు విడనాడాలి

**తల్లిదండ్రులకు ఏపీఇపీడీసీఎల్ ఇఇ జి.సత్యనారాయణ సూచన**



అనకాపల్లి : అభిరుచి, సామర్థ్యాలకు అనుగుణంగా యువత భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలి ... అందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఏపీఇపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఇఇ) జి.సత్యనారాయణ పేర్కొన్నారు శ్రీ గౌరీ గ్రంథాలయంలో శుక్రవారం '10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ-ఉన్నత విద్య ... ఉపాధి, సుస్థిత భవిత' అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఉన్నత విద్య, ఉపాధి రంగాలలో ఎంపికను విద్యార్థులకే విడిచిపెట్టాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎన్.ఐ.డి., నిఫ్ట్, డైరీ ఇంజనీరింగ్, డైరీ సైన్సెస్, టూరిజం, హోటల్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో అపారమైన విద్య, ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని, సమాజం పట్ల బాధ్యతను గ్రంథాలయాలు పెంచుతాయన్నారు. 75 ఏళ్ల ఘన చరిత్ర కల్గిన శ్రీ గౌరీ గ్రంథాలయం ఉచిత అంతర్జాల సదుపాయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ గ్రంథాలయాలకు ఆదరణ తగ్గలేదని అందుకు నిదర్శనం శ్రీ గౌరీ గ్రంథాలయమేనని కొనియాడారు. పఠనాశక్తిని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని ఇఇ సత్యనారాయణ సూచించారు. నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ మళ్ల జోగారావు మాట్లాడుతూ సనాతన కోర్సుల చుట్టూనే పయనించకుండా విద్యార్థులు ఏది చదివితే తరువాత ఉపాధి అవకాశాలుంటాయో వివరించారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ అనంతరం ఎలాంటి కోర్సులను ఎంపిక చేసుకోవాలో ఏ కోర్సుల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయో తెలియజేశారు. వివిధ కోర్సులు, తాజా సమాచారం కోసం వెబ్‌సైట్ల గురించి వివరించారు. శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, వృత్తి నైపుణ్యత పెంపుదల, ఉన్నత విద్య-కెరీర్ గైడెన్స్-తల్లిదండ్రులు అంశాలపై తరుచూ అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, కోశాధికారి కాండ్రేగుల రఘు, సభ్యులు కాండ్రేగుల జగ్గారావు, శిక్షకులు డి.పూర్ణిమ, చదరం రామచంద్రం, కాండ్రేగుల శ్యామల పాల్గొన్నారు.

## 39 అంగన్వాడీ కేంద్రాలకు ప్రత్యేక సౌకర్యాలు

**ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.శాంతిప్రియ**

నాతవరంః మండలంలోని 39 అంగన్వాడీ కేంద్రాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్టు కోటవురట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.శాంతిప్రియ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రూరల్ ఇంక్రేజ్ గ్రోత్ ప్రాజెక్టుకు ఎంపిక కాబడిన మండలాల్లో గల కేంద్రాలకు శిశు డెస్కు, వాటర్ ఫిల్టర్, ప్రిస్కూల్ కిట్, కబోర్డుల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు పౌష్టికాహారం సకాలంలో సక్రమంగా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అదే విధంగా ఆయా అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ పనులు చేయిస్తున్నామన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు ఇరవై జతల చెప్పులు పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్ సత్యవతి పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా జోగినాయుడు

యలమంచిలి రూరల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం యలమంచిలి యూనిట్ అధ్యక్షుడిగా యలమంచిలి ఉప ఖజానాధికారి కర్రి జోగినాయుడు ఎన్నికయ్యారు.

జిల్లా సంఘం అధ్యక్షులు కె.కృష్ణాజి అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. ఇందులో జోగినాయుడుని అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా పి.నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షులు తెలిపారు.

**శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!**
- వార్త 4లో..

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
టెండరు ప్రకటన నెం. e1-CMS-WAT-BMW-13-2019
పని పేరు: డివిజనల్ రైల్వే హాస్పిటల్, వాల్తేరు నుండి రోజువారీ బయో-మెడికల్ వ్యర్థాలను సేకరించుట, రవాణా చేయుట మరియు పారబోయుట కాంట్రాక్టు LOA జారీ తేదీ నుండి మూడు (03) సంవత్సరాల కాలం నిర్వర్తించుట.
17,62,066.70
35,100/-
3,540/-
03.06.2019
17.06.2019
1500
http://www.ireps.gov.in
PR-119/K/19-20

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**ఇంజనీరింగ్ పని**
eT-HQ-WAT-17-2019, తేది. 27.05.2019
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ ఈస్ట్-1/వాల్తేరు వారి పరిధిలో విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం నెం. 8 సెంటర్ & సౌత్ ఎండ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద, ప్లాట్ ఫారం నెం. 6 & 7 సెంటర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద మరియు ప్లాట్ ఫారం నెం. 1 సౌత్ ఎండ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద ఎస్కలేటర్లు 4 నెంబర్లు కొరకు ఎరక్షన్ ముందు మరియు తర్వాత ఏర్పాటు.
₹ 1,20,61,519.40
₹ 2,10,300/-
₹ 5,900/-
06 (ఆరు) నెలలు
26.06.2019న 1330
http://www.ireps.gov.in
PR-122/K/19-20

# విజయభాను సంపాదకీయం

## సుహృద్భావమే ప్రధానం

ప్రజల ఆశీస్సులతో అఖండ విజయం సాధించిన వైఎస్ జగన్ ఏపీ ముఖ్యమంత్రి పదవీ ప్రమా ణ స్వీకారోత్సవానికి కేసీఆర్ హాజరుకావడం ఒక అపురూప సన్నివేశం. కేసీఆర్ చెప్పినట్టు- తెలుగు ప్రజల జీవన గమనంలో ఇదొక ఉజ్వలమైన ఘట్టం. ఉభయ రాష్ట్రాలలో, దేశంలో, ప్రపంచంలో అనేక ప్రాంతాలలో ఉన్న తెలుగు ప్రజలందరు ప్రేమతో అనురాగంతో పరస్పర సహకారంతో ముందుకు సాగడానికి ఈ ఘట్టం బీజం వేస్తుందని ఆశించవచ్చు. కేసీఆర్, జగన్ సాన్నిహిత్యం రెండు రాష్ట్రాల ప్రజల మధ్య అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీక. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిచిన వెంటనే జగన్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలువడమే కాకుండా, ప్రమాణస్వీకారోత్సవానికి ఆహ్వానించారు. కేసీఆర్ కూడా అదే సుహృద్భావంతో విజయవాడకు వెళ్ళి నిండు సభ సాక్షిగా అభినందించారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో సాన్నిహిత్యాన్ని పెంచుకోవాలన్న కేసీఆర్ ఆకాంక్ష కొత్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌లోనూ తొణికిసలాడటం ప్రశంసనీయం. ముందు అనుకున్న ప్రకారమైతే గవర్నర్‌తోపాటు ఇరువురు ముఖ్యమంత్రులు ఒకే విమానంలో ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకావలసింది. అనివార్య కారణాల వల్ల ఈ పర్యటన సాగకపోయినా ఇరువురు ముఖ్యమంత్రులు, తమిళనాడులోని బలమైన నేత స్టాలిన్‌తో విందు జరుపుకోవడం కూడా ఒక కీలకమై ఘట్టమే. దక్షిణాది రాష్ట్రాల మధ్య సంఘీభావానికి ఈ కలయిక తోడ్పడుతుందనడంలో సందేహం లేదు. తెలంగాణ అవతరణకు ముందు, రాష్ట్ర విభజన పట్ల ఆంధ్ర ప్రాంతంలో భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవం. ఆంధ్ర ప్రజలు చంద్రబాబును గద్దెదింపి జగన్‌కు అసాధారణ మెజారిటీని కట్టబెట్టారు. గత ఐదేండ్ల వృథా పాలన నేపథ్యంలో- ఆంధ్రప్రదేశ్ కొత్త రాష్ట్రంగా ఇప్పుడే ఏర్పడినట్టు భావించాలె. ఏపీ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని నింపి తెలంగాణ మాదిరిగా స్వపరిపాలనా మాధుర్యాన్ని రుచి చూపించవలసిన బాధ్యత కొత్త ముఖ్యమంత్రి జగన్‌పై ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ నాయకత్వంలో కొత్త రాజధాని నగరాన్ని నిర్మించుకొని అభివృద్ధి పథంలో పయనిస్తారని ఆశిద్దాం. తెలంగాణ ఉద్యమాన్ని సమర్థించినవారు ఉన్నట్టే కలిసి ఉండాలని కోరుకున్నవారున్నారు. కానీ రాష్ట్ర విభజనంటూ జరిగిన తరువాత, ప్రాంతాలుగా విడిపోయానా, ప్రజలుగా కలిసి ఉందామనే భావన అందరిలో నెలకొన్నది. కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి వెళ్ళినప్పుడల్లా ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తున్న ది. తాజాగా కేసీఆర్ ప్రసంగానికి సభికుల నుంచి పెల్లుబికిన హర్షధ్వానాలే ఆంధ్ర ప్రజలు రెండు రాష్ట్రాల మధ్య సఖ్యతను కోరుకుంటున్నారనడానికి తార్కాణం. కేసీఆర్ ప్రసంగం కొద్దిసేపే సాగినా, వాస్తవికంగా సౌహార్దపూరితంగా ఉన్నది. కేసీఆర్ చెప్పినట్టు- రెండు రాష్ట్రాలు చేయవలసింది ఖడ్గ చాలనం కాదు, కరచాలనం. ఒకరికొకరు సహకరించుకున్నప్పుడే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రు లు తలుచుకుంటే నదీ జలాల సమస్యను పరిష్కరించుకోవడం అసాధ్యమేమీ కాదు. కృష్ణా నదీ జలాలను ఇరు రాష్ట్రాలు, ఒడుపుగా పొదుపుగా వాడుకోవాలె. సమృద్ధిగా ఉన్న గోదావరి జలాలతో ఉభయ రాష్ట్రాలలోని ప్రతి అంగుళం సస్యశ్యామలం కావాలె. ఆ కర్తవ్య నిర్వహణలో అవసరమైనటువంటి అండదండలు, సహాయ సహకారాలు అన్నివిధాలుగా తెలంగాణ రాష్ట్రం అందిస్తుందని కేసీఆర్ సభా ముఖంగా హామీ ఇచ్చినప్పుడు జనం హర్షధ్వానాలు వ్యక్తం చేశా రు. గతంలో చంద్రబాబు ఏపీకి మిగులు విద్యుత్ ఉన్నప్పటికీ, ఉత్పత్తిని నిలిపివేశారే తప్ప, తెలంగాణ భూములు ఎండిపోతున్నా సరఫరా చేయలేదు. కానీ వైఎస్ జగన్ పాలన ఇందుకు భిన్నంగా ఉంటుందని ఆశించవచ్చు. ఏపీ చరిత్రలో వైఎస్ జగన్ ప్రభుత్వ ఏర్పాటుకు ఎంతో ప్రాధాన్యం ఉన్నది. ప్రజలలో కొత్త రాష్ట్రం ఏర్పడినంతటి ఆనందోత్సాహాలు వెల్లివిరియడం గమనార్హం. ఆంధ్ర ప్రజల పోరాటాల ఫలితంగా వారికంటూ ప్రత్యేక రాష్ట్రం 1953లోనే ఏర్పాటయింది. అయితే ఆనాటి నాయకత్వం ఆంధ్ర ప్రజల స్వాభిమానాన్ని గుర్తించి రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి పాటుపడితే బాగుండేది. కానీ ఆంధ్ర రాష్ట్రాన్ని తెలంగాణతో బలవంతంగా కలిపి, హైదరాబాద్‌కు మకాం మార్చింది. అదొక విఫల ప్రయోగమనేది చరిత్ర తేల్చిచెప్పింది. మళ్ళా ఐదేండ్ల కిందట ఆంధ్ర ప్రదేశ్ అమరావతి రాజధానిగా అవతరించినప్పుడు, ఈ రాష్ట్రం నిలబడలేదనే భయాందోళనలను కొందరు కుత్సిత బుద్ధితో వ్యాపింప చేశారు. కొత్త రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా వచ్చిన చంద్రబాబు ప్రజలకు స్వాభిమానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సింది. కానీ వారి మనసులో అన్నీ కోల్పోయామనే నైరాశ్యాన్ని, ఆత్మన్యూనతను నింపే ప్రయత్నం చేశారు.

## పొగకు వాడకం ప్రమాదకరం ....



విశాఖపట్నం : పొగకు వాడకం ప్రమాదకరమని కేర్ అండ్ లవ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షురాలు హైమావతి పెర్కొన్నారు. ఈమేరకు పొగాకు నిర్మూలణ దినోత్సవాన్ని పురష్కరించుకొని కేర్ అండ్ లవ్ ఫౌండేషన్ మరియు సేవ్ దా చేయిల్డ్ స్వచ్ఛంధ ఆధ్వర్యంలో శు క్రవారం ఉదయం బీచ్ రోడ్ పార్కు హోటల్ నుండి కాళీమాత గుడి వరకు పొగాకు వినియోగం వలన కలిగే ప్రమాదకమైన వ్యాధులగురించి వివరిస్తు పలువురికి అవగాహన కల్పించారు . ప్రతి ఒక్కరు పొగాకు వాడకం మానుకొని బావి తరాలవారికి స్వచమైన ఆరోగ్యం అందించాలని ఈసందర్భంగా ఆమే కోరారు . కార్యక్రమంలో కేర్ అండ్ లవ్ ఫౌండేషన్ మరియు సేవ్ దా చేయిల్డ్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గున్నారు . మరిన్ని వివరాలకు 9949258131 సంప్రదించగలరు.

## మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసిన దీదీ.. ఎందుకంటే?



కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మరోసారి తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మమత వెళ్తున్న కాన్వాయ్‌కి కొంతమంది ఇతర పార్టీ కార్యకర్తలు అడ్డుపడడంతో ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా నినాదాలు చేస్తూ ఆమెను మరింత రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలు నిర్వహించ తలపెట్టిన ధర్నాలో పాల్గొనడానికి వెళ్తుండగా.. మార్గం మధ్యలో ఈ ఘటన చోటుచేసుకుంది. కార్యకర్తల చేష్టలతో ఆగ్రహానికి గురైన ఆమె కారు దిగి వారిని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి చేష్టలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. మా కాన్వాయ్ వెళ్తుండగా.. భాజపా రిబ్బన్లు నుదుటికి ధరించిన కొంతమంది వ్యక్తులు అడ్డుపడ్డారు. వారు బయటి నుంచి వచ్చిన వారు. స్థానిక ప్రజలు కాదు. హిందీ మాట్లాడే ప్రజలతో నాకు ఎలాంటి వైరం లేదు. కానీ బెంగాల్ ప్రాంతానికి చెందని కొంతమంది రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంలోనూ వారు ఇలాంటి హింసాత్మక ఘటనలకే ఒడిగట్టారు. రాష్ట్ర వనరులను వినియోగించుకుంటూనే నన్ను వ్యతిరేకించే సాహసం చేస్తున్నారు అని మమత అన్నారు. తిరిగి ఆమె బయలుదేరుతున్న సమయంలోనూ కార్యకర్తలు మళ్లీ నినాదాలు చేయడం గమనార్హం.

అయినా కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో వారిని అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. స్థానికులకు, బెంగాలీయేతరులకు మధ్య కొంతమంది చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 2021లో భాజపా ఒక్క సీటు కూడా గెలవదని వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అమిత్ షా బారక్‌పూర్ నియోజకవర్గంలో పర్యటిస్తుండగా.. తీవ్ర హింస చెలరేగిన విషయం తెలిసిందే. అనంతరం వెలువడిన ఫలితాల్లో ఆ సీటును భాజపా కైవసం చేసుకోవడం గమనార్హం.

## కిమ్ కర్కశం.. ట్రంప్‌తో భేటీ విఫలమైందని

### ఐదుగురు అధికారులను చంపిన ఉత్తరకొరియా ప్రభుత్వం



సియోల్: ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ నిరంకుశ పాలన గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సామాన్య ప్రజలైనా, అధికారులైనా, ప్రముఖులైనా చట్టాలను, నిబంధనలను ఉల్లంఘిస్తే ఫలితం దారుణంగా ఉంటుంది. ఇటీవల అలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కిమ్ జోంగ్ ఉన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండో సమావేశం అర్ధంతరంగా ముగిసిన విషయం తెలిసిందే. అయితే ట్రంప్‌తో భేటీ విఫలమైనందుకు కారణమని భావిస్తూ ఐదుగురు ఉన్నతాధికారులను ఉత్తరకొరియా ప్రభుత్వం కాల్చి చంపిందట. ఈ మేరకు దక్షిణకొరియాకు చెందిన ప్రముఖ వార్తాపత్రిక ది చూసన్ ఇల్బో తాజాగా పేర్కొంది. ఫిబ్రవరి 27-28న వియత్నాం రాజధాని హనోయి వేదికగా ట్రంప్, కిమ్ రెండోసారి భేటీ అయిన విషయం తెలిసిందే. అయితే ఈ చర్చల్లో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో భేటీని అర్ధంతరంగా ముగించారు. కాగా..

ఈ సమావేశానికి గ్రౌండ్ వర్క్ చేసిన అమెరికాకు ఉత్తరకొరియా ప్రత్యేక రాయబారి కిమ్ హ్యోక్ చోల్‌ను ఈ ఏడాది మార్చిలో మిరిమ్ ఎయిర్‌పోర్టులో ఫైరింగ్ స్క్వాడ్ కాల్చి చంపినట్లు ది చూసన్ ఇల్బో పత్రిక పేర్కొంది.

## కాలువలో కారు బోల్తా పడి వ్యక్తి దుర్మరణం

యానాం : తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం నియోజక వర్గం కె.గంగవరం మండలం పాతకోట గ్రామానికి సమీపంలోని యానాం టు రావులపాలెం రోడ్డులో లంక దగ్గర వంతెన వద్ద అర్ధరాత్రి దాటిన తర్వాత ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి గ్రామా నికి చెందిన ముదునూరి వినోద్‌వర్మ (32) కారులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు కాలువలో కారుతో సహా పడిపోయి మరణించాడు. పామారు కె.గంగవరం పోలీసులు కారును క్రేన్ సాయంతో వెలుపలకు తీయించి మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా పూర్తి చేసి పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కవి సమయం

### స్నేహితుడు

నా స్నేహితుడు వరం
మూడ్ ఎప్పుడూ గరం గరం
గర్ల్‌ఫ్రెండ్‌తో ఆడుతుంటాడు సరసం
చదువంటే విరసం
నచ్చిన వంటకం పాయసం
ఎప్పుడూ చెప్పించుకుంటాడు జోస్యం
బలాదూర్ గా తిరగడం ఇష్టం
తెస్తాడు ఇంటికెంతో కష్టం
చేసిన ప్రతీ వ్యాపారంలో నష్టం
ఏ పనికి వుండకూడదు ఇష్టం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

| మాసం : వైశాఖ తిథి : బ॥ త్రయోదశి సా.4.08; భరణి రా.12.11; ఉ.వ.9.09ల 10.49. | శనివారం 01-05 -2019 |
|---|---|

**మేషం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహ కారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

**వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.

**మిథునం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం.

**కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

**సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

**కన్య** : భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

**వృశ్చికం** : నిరుద్యోగులకు బోగస్ ప్రకటనల పట్ల అప్రమత్తత అవసరం. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ప్రకటన మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

**ధనుస్సు** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. కొత్త ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. విలువైన వస్తువులపై దృష్టి సారిస్తారు. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు.

**మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభా కాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

**కుంభం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగుమతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసివస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

**మీనం** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు.

## శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

### సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపిం చాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహిం చడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ- భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన



వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.




## అనంతగిరి మండలంలో
# రెండు పూరిళ్లు దగ్ధం



అనంతగిరి : అనంతగిరి మండలంలో భీంపోలు పంచాయతీలో గల బీటుగరువు గ్రామంలో నిన్నరాత్రి ప్రమాధవశాత్తు నిప్పు అంటుకొని గెమ్మెల లక్ష్మణరావు, గెమ్మెల రాముల రెండు పూరిల్లు కాలి బూడిద అయ్యాయి ఇంట్లో ఉన్న వస్తువులు, ఆహార ధాన్యాలు, డబ్బు కాలి బూడిద అయింది అని నిరాశ్ర యులైన రాము, లక్ష్మణరావు కుటుంబాలు కన్నీరు పర్యంతం అవుతున్నారు. ప్రభుత్వము ఆర్థికంగా ఆదుకొని ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.

## అక్షరయోధుడు రామతీర్థకు
# సంతాపం తెలిపిన సీపీఎం పార్టీ

విశాఖపట్నం : ప్రముఖ రచయిత రామతీర్థ మృతి సాహిత్య లోకానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు భారత కమ్యూనిస్టు పార్టీ సానుభూతి తెలియజేస్తుంది.

మూడు దశాబ్దాలకు పైగా సాహిత్య సేవ చేసినప్రముఖ రచయిత యబలూరు సుందర రాంబాబు (రామతీర్థ) తెలుగు సాహితీలోకంలో ఆయనకు మంచి ప్రసంగకర్తగా పేరుంది. అనువాదకుడిగా, విమర్శకుడిగా, వ్యాస రచయితగా, గేయ రచ యితగా ఆయన సుప్రసిద్ధుడు. తనకు గుర్తింపునిచ్చిన సమాజం కోసం ఎంతోకొంత చేయాలని తపనపడే వ్యక్తిత్వం ఆయన సొంతం. విశాఖ సాహిత్య వేదిక చిత్రకవి ఆత్రేయ నిర్వహణలో నడిచే 'సహృదయ సాహితి'లో క్రియాశీలక సభ్యుడిగా, సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. విశాఖ నుంచి తొలిసారి గురజాడ అవార్డు ప్రతిపాదన, ప్రదానం చేయడంలో కీలకంగా వ్యవహరించారు. సాహిత్య అకాడమీ వారి 'దక్షిణ' సంచికలో ఆయన అనువాదాలు ఎన్నో ప్రచురితమయ్యాయి. ఇప్పటివరకు తెలుగు నుంచి వందకు పైగా కవిత్వాలను ఆంగ్లంలోకి, ఆంగ్లం నుంచి కథలు, కవిత్వాలను నలభైకు పైగా తెలుగులోకి అనువదించారు. 'మొజాయిక్' ద్వారా అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంస్థ తరపున పలు కార్యక్రమాలు చేపట్టారు. సంస్థ ప్రధాన కార్యదర్శిగా ఎన్నో సేవలు అందించారు.

### నేడు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం : ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ ప్రాథమికోన్నత పాఠశాలలో కందుకూరి వీరేశలింగం పంతులు గారి శత వార్షిక వర్ధంతి సందర్భంగా ఆయన జీవిత విశేషాలు పైశనివారం ఉద యం పది గంటల నుండి వ్యాసరచన పోటీలు నిర్వ హిస్తు న్నామని కె.ఎస్.ఆర్. కృష్ణారావు తెలిపారు.

# మొక్కుబడిగా సాగిన పెద్దాపురం మున్సిపల్ సమావేశం





పెద్దాపురం : పెద్దాపురం పురపాలక సంఘం సాధారణ సమావేశం శుక్రవారం ఛైర్మన్ రాజా సూరిబాబు అధ్యక్షతన జరి గింది. ఈ సమావేశం అజండాలో 35 అంశాలు సభ్యులకు వివరిం చారు. అయితే 5సం॥ల కాలంలో చివరి సమావేశాలు కావడంతో రాష్ట్రంలో గల 110 మున్సిపాలిటీలలో నెం.1 మున్సిపాలిటీగా పెద్దా పురం మున్సిపాలిటీని ప్రభుత్వం చేసిన ప్రకటనను ఛైర్మన్ సభకు తెలియజేశారు. అదేవిధంగా కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాలును ఛైర్మన్ ప్రారంభించారు. అనంతరం మెప్మా సిబ్బందికి 34 మైక్రో ప్రాజెక్టు కిట్లు ఛైర్మన్ పంపిణీ చేశారు. వీటివలన పట్టణంలో గల తడి, పొడి చెత్త ద్వారా ఇంధనం తయారుచేసే విధానం అధికారులు తెలిపారు.

అయితే అతి ముఖ్యమైన కౌన్సిల్ సమావేశం ఎప్పుడు జరిగిన, 28 మంది కౌన్సిలర్లు ఉన్నప్పటికి మహిళలు ఇద్దరు- పురుషులు ఇద్దరు తప్ప ఇతర సభ్యులు పట్టణం ఆర్డు సమస్యలు సమావేశం తీసుకుని రాలేకపోవడం, ప్రసంగించే సభ్యులు కూడా కుక్కలు, పందులు గురించి ప్రతి సమావేశంలోను ప్రసంగించడం జరుగు చున్నది. అయితే పట్టణ నడిబొడ్డులో గల వేములవారి సెంటరు నుండి వెంకటేశ్వర స్వామి గుడివరకు గల రోడ్డు దుస్థితి గురించి ఎవ్వరూ ప్రస్థావించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఎంతో అభివృద్ధి చెందినదిగా పేరుగాంచిన పెద్దా పురంలో ఈ చిన్న రోడ్డు పనుల విషయంలో జరుగుతున్న జాప్యం గురించి కౌన్సిల్ సభ్యులు పట్టించుకోకపోవడం, ప్రశ్నించక పోవ డం, పట్టణ ప్రజలు దురదృష్టంగా భావిస్తున్నారు. ఛైర్మన్ అధి కారులు సమావేశంలో అందుబాటులో వున్నప్పటికి, నరకం తలపిస్తున్న నడిరోడ్డు సమస్యను తక్షణం పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. సమావేశం ప్రారంభించిన 1గంటలోపే ముగిసి పోవడంతో అతిముఖ్యమైన ప్రజా సమస్యను మరిచి పోకుండా పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ సమావేశంలో ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, కమిషనర్ శేషాద్రి, సిబ్బంది, 28మంది కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ శ్రేణులలో సంబరాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు సంబరాలలో తేలియాడుతున్నారు.తమ ప్రియ తమ నేత,వైసీపీ అధినేత వైయస్. జగన్మోహన్ రెడ్డి నవ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కొండదిగువన సత్యదేవుని తొలిపావాంచ వద్ద వైసీపీ టౌన్ అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి తమ ప్రియ తమ నేత కీ.శే.వైయస్.రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి సంబరాలు నిర్వ హించారు.ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంటరీ వైసీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు శెట్టిబత్తుల.కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 151 అసెంబ్లీ స్థానాలను,22 పార్లమెంటు స్థానాలను సాధించిందని, అలాగే రాష్ట్రంలో అతి చిన్న వయస్సులోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండవ వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తాడి.సత్య నారాయణ, కొండ పల్లి అప్పారావు, అల్లాడ. సూరిబాబు,బిఎస్వీ ప్రసాద్, బత్తుల. రవికుమార్, దడాల. సతీష్, గుల్లా.దాసు, కొల్లు చిన్న,కొల్లు. గణేష్,సూదాబత్తుల.మహేష్ తాటిపాక కృష్ణ, ఆర్లె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 2న పరవాడలో అధీప్‌రాజ్‌కు అభినందనసభ

## నాయకులుకు పైలా, సిరపురపు, చుక్కా పిలుపు



పరవాడ : మండల కేంద్రమైన పరవాడ వైయస్ ఆర్‌సీపీ పార్టీ కార్యాలయ ఆవరణలో శుక్ర వారము మండల కార్యకర్తలు, ముఖ్య నాయకులు సమా వేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైసీపీ రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, వైసీపీ మండలపార్టీ ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కరాము నాయుడు పాల్గొన్నారు. అనంతరము పైలశ్రీనువాసురావు, సిర పురపు అప్పల నాయుడు, చుక్కరామునాయుడు మాట్లా డుతూ ఈనెల 2వతేదీన ఆదివారం సాయంత్రం 4 గంటలకు పెందుర్తి శాసనసభ సభ్యులు అన్నంరెడ్డి ఆధీప్‌రాజ్ పరవాడ విచ్చేస్తున్న సందర్భంగా ఘనస్వాగతం పలకాలి అని అన్నారు. పరవాడలో విజయోత్సవ ర్యాలీ మరియు సన్మాన సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీ ని, సన్మానాసభ ను మండలంలో గల వైయస్ అర్ సిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎం.ఎల్.ఏ అదీప్ రాజ్ కిఘనస్వాగతం పలికాలిఅని కోరారు. ఈ సమావేశంలో భారత ఆహార భద్రతసలహా మండల సభ్యులు పైల సన్యాసిరాజు, చల్లా కనకారావు,బొంది అచ్చిబాబు, తిక్కాడ సత్యనారాయణ, వెన్నెల సన్యాసిరావు, జూనియర్ అప్పలనాయుడు, కోన రామారావు, బురద రాజు,భూస రాజు,పెదిశెట్టి శేఖర్,పైలహరేష్ ,బొద్దపు చిన్నా రావు, బండారురామారావు,గెడ్డంఉమ,దాట్ల గణేష్ రాజు, సుందరరావు, గొర్లి గోపి, ఎరుకునాయుడు, కిరణ్, అప్పారావు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న ఢిఫెన్స్ అకౌంట్స్ అడిషనల్ కంట్రోల్ సభ్యులు



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారిని డిఫెన్స్ అకౌంట్స్ అడిషనల్ కంట్రోల్ సభ్యులు అనురాధ మిత్రా ఢిల్లీ, అల్కా సిన్హా ముంబాయి ,రాజలక్ష్మి దేవరాజ్ (సౌత్ నేవల్ కమాండ్), ప్రీతీ పావని ఏ ఏ ఓ వైజాగ్ నేవీ నలుగురు మహిళా బృంద సభ్యులు శు క్రవారంస్వామివారిని దర్శించుకున్నారు. సింహ గిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకా రం స్వాగతం పలుకగా .బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామ ములతో ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం లక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలు కగా ఆలయ అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాద ములు అందజేశారు.

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ని ఘనంగా సత్కరించిన 27వవార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, వార్డు సెక్రటరీ సారిపల్లి మహేష్, భీమిలీ మాజీ కౌన్సిలరవి అర్జీ శంకర్, వెంకటేష్, ఫొనన్సు అసోసియేషన్.. ఆర్‌టి క్లబ్ సెక్రటరీ, ఆటో యూనియన్ సభ్యులు కనకాల, వాంబే కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, అప్పారావు, కనకరాజు, సూర్యభగ్ సభ్యులు జగన్నాధరావు, రాము ఘనంగా సత్కరించారు.



# రామతీర్థ మృతికి కవిసంధ్య నివాళి

యానాం : సుప్రసిద్ధ తెలుగు కవి, రచయిత, అనువాదకులు, విమర్శకులు, వక్తలు విశాఖపట్నానికి చెందిన రామతీర్థ ఆకస్మిక మృతికి కవి సంధ్య సంపాదకులు, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు కళారత్న డా.శిఖామణి, స్ఫూర్తి సాహితీ అధ్యక్షులు, ప్రముఖ రచయిత దాట్ల దేవ దానంరాజు ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. రామతీర్థ బహుముఖ ప్రజ్ఞాశాలి అనీ, ప్రపంచ సాహిత్యాన్ని అధ్యయనం చేసిన వారని, మొజాయిక్ పత్రికను నడిపారని, గురజాడ, గిడుగు, కందుకూరి వంటి సాహితీవేత్తల రచనలపై అనేక సదస్సులు నిర్వహించారని, కవిసంధ్య నిర్వహించిన యానాం కవితోత్సవం, ప్రపంచ కవితా దినోత్సవం వంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని శిఖామణి తెలియజేశారు. కందుకూరి శతవర్ధంతి సభ ఏర్పాట్లు చేస్తుండగా ఆకస్మికంగా మృతి చెందారన్నారు.

దాట్ల దేవదానంరాజు మాట్లాడుతూ కథాయానాంలో రామతీర్థం పాల్గొన్నారని, గోదావరి సాహితీ పురస్కారం తనకు ఇవ్వడం ద్వారా 'కథల గోదారి' కథా సంపుటికి పరోక్ష ప్రేరకుడు అయ్యాడని, అందుకే ఆ కథా సంపుటిని రామతీర్థకు అంకితం ఇచ్చానని ఆయనతో గల ఆత్మీయ బంధాన్ని నెమరువేసుకున్నారు. యానాం డిగ్రీ కాలేజీలో కూడా రామతీర్థ విద్యార్థులను ఉద్దేశించి ఆలోచనాత్మక ప్రసంగాలు చేశారన్నారు.

తెలుగు సాహిత్యానికి, మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర సాహిత్యానికి రామతీర్థ లేని లోటు పూడ్చలేదని, తమ ప్రగాఢ నివాళి తెలియజేశారు.

కవులు మధునాపంతులు, భాస్కరరెడ్డి, ముమ్మిడి నాగ ప్రసాద్, చెల్లి రవి, పి.అశోక్‌కుమార్ తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# అప్పన్నను దర్శించుకున్న ఎక్సుర్ట్ కమిటీ సభ్యులు



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారిని శుక్రవారం ఎక్సుర్ట్ కమిటీ ఏపీ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఐదుగురు బృంద సభ్యులు ప్రొఫెసర్ ఆర్ ఎన్ యాదవా వైస్ ఛాన్సలర్ పూణే యూనివర్సిటీ, ప్రొఫెసర్ శ్రీ విద్యా యూజీసీ ముంబై, ప్రొఫెసర్ అనుసింగ్ లతేర్ వీసీ అంబేద్కర్ యూనిర్సిటీ ఢిల్లీ, ప్రొఫెసర్ ప్రతాప్ సింగ్ చౌహన్ వీసీ శ్రీ గోవిందగురు యూనివర్సిటీ గోధ్రా, ప్రొఫెసర్ వేంకటసుబ్బయ్య ఆంధ్రా యూనివర్సిటీ మొదలుగు వారు స్వామి వారిని దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్ర దాయం ప్రకారం స్వాగతం పలుకగా. బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాల యంలో అర్చక స్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం లక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకున్న వీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.161/2018 in O.S.68/2015**
Between :
Smt. Vanamada Janaki …..Petitioner/Plaintiff
And
Sri. Terukoti Krishna Rao and another ...Respondents/Defendants
**NOTICE**
To, **RESPONDENT No.1 :**
**Sri. Terukoti Krishna Rao,**
S/o. Late. T. Panduranga Rao,
R/at. D.No.6-8-9, Pandranki Veedhi,
Srikakulam District
Notice is hereby given that the above named petitioner/ plaintiff filed the above I.A.161/2018 seeking the above named court to restore the above suit to file by setting aside the dismissal order dated 09-01-2018 passed in the above suit. The said application stands posted to **10-06-2019** for notice of your appearance by way of publication in news paper.
You are therefore hereby required to appear in the above named court at **10:30 A.M. on 10-06-2019** either in person or by a pleader able to answer the above petition failing which the matter will be decided in your absence and disposed of exparte.
(By Order of the Hon'ble Court)
**P.S.N. RAJU**
**P.S.S.A.V. PRASAD**
**ARVIND P. DESHMUKH & S.SATISH**
**Advocates, Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.162/2018 in I.A.194/2015 in O.S.68/2015**
Between :
Smt. Vanamada Janaki …..Petitioner/Plaintiff
And
Sri. Terukoti Krishna Rao and another
...Respondents/Defendants
**NOTICE**
To, **RESPONDENT No.1 :**
**Sri. Terukoti Krishna Rao,**
S/o. Late. T. Panduranga Rao,
R/at. D.No.6-8-9, Pandranki Veedhi,
Srikakulam District
Notice is hereby given that the above named petitioner/ plaintiff filed the above I.A.162/2018 seeking the above named court to restore the above I.A.194/2015 to file by setting aside the dismissal order dated 09-01-2018 passed in the aforesaid I.A..The said application stands posted to **10-06-2019** for notice of your appearance by way of publication in news paper.
You are therefore hereby required to appear in the above named court at **10:30 A.M. on 10-06-2019** either in person or by a pleader able to answer the above petition failing which the matter will be decided in your absence and disposed of exparte.
(By Order of the Hon'ble Court)
**P.S.N. RAJU**
**P.S.S.A.V. PRASAD**
**ARVIND P. DESHMUKH & S.SATISH**
**Advocates, Visakhapatnam.**

# వయనాడ్ పర్యటనకు రాహుల్
## స్థానిక ఓటర్లకు ధన్యవాదాలు



దిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తాను ఎంపీగా గెలిచిన కేరళలోని వయనాడ్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. జూన్ 7 నుంచి రెండ్రోజుల పాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు స్థానిక ఓటర్లు, కార్యకర్తలకు రాహుల్ ధన్యవాదాలు తెలియజేయనున్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత మే 24న ట్విటర్ ద్వారా రాహుల్ వయనాడ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశప్రజల తీర్పును నేను గౌరవిస్తున్నా. గెలుపొందిన వారందరికీ నా శుభాకాంక్షలు. తమ ప్రతినిధిగా నన్ను ఎన్నుకున్నందుకు వయనాడ్ ప్రజందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ విజయంలో భాగస్వామ్యులై కష్టించి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అంటూ రాహుల్ మలయాళంలో ట్వీట్ చేశారు. ఈ లోక్‌సభ స్థానంలో రాహుల్‌కు 7,05,034 ఓట్లు పోలవ్వగా.. 4,31,063 ఓట్ల భారీ మెజారిటీతో ఆయన గెలుపొందారు. ఆయన ప్రత్యర్థిగా లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్(ఎల్డీఎఫ్) నుంచి పీపీ సునీర్ పోటీశారు.

అయితే కాంగ్రెస్‌కు కంచుకోటలాంటి ఉత్తర్రపదేశ్‌లోని అమేఠీ నుంచి కూడా రాహుల్ పోటీచేశారు. ఆయన ఇక్కడ సిట్టింగ్ ఎంపీ అయినప్పటికీ అనూహ్యంగా ప్రస్తుత కేంద్రమంత్రి స్మృతి ఇరానీ చేతిలో 55వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయారు.

# ఏసీబీ వలలో చిక్కిన భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయం శానిటరీ ఇన్స్పెక్టర్

భీమునిపట్నం : ఏసీబీ వలలో చిక్కిన మరో అవినీతి తిమింగలం భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పని చేస్తున్న ఆర్ రవికుమార్ ను ఎసిబి అధికారులు శుక్రవారం మధ్యాహ్నం దాడి చేసి పటుకున్నారు. స్థానిక చిన్నబజార్ లో చిన్న పిల్లల తినుబండారాలు తయారు చేసే సంస్థ గత వారం భీమిలి జోనల్ కమీషనర్ దాడి చేసి మూసి వేయించారు. తరువాత సదరు సంస్థ ప్రతినిధులు అన్ని లైసెన్స్ లు తీసుకుని మరలా సంస్థ కార్యకలాపాలు ప్రారంభించే క్రమంలో ఉండగా భీమిలి జోనల్ కార్యాలయం శానిటరీ ఇన్స్పెక్టర్ రవికుమార్ వంట నూనె బాగాలేదని ఫుడ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని బెదిరించి సూర్య అనే వ్యక్తి నుండి పది వేలు లంచం డిమాండ్ చేశారు. అయితే అంత మొత్తం ఇచ్చుకోలేనని 5000 రూపాయలకు ఒప్పందం చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం జీవీఎంసీ భీమిలి కార్యాలయం బయట ఐదు వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. రేపు కోర్ట్ లో ప్రవేశ పెడతామని ఏసీబీ అధికారులు తెలియజేసారు. ఈ దాడిలో ఎసిబిడి ఎస్పి రంగ రాజు సిఐలు ఎం వి గణేష్, రమణ మూర్తి, లక్ష్మణ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.



# రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లాదంగా గడపాలి

## - అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి



విశాఖపట్నం : రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లాదంగా గడపాలని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఆయన రిటైరైన ముగ్గురు ఉద్యోగులకు సన్మానించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు విధులను సంతృప్తికరంగా నిర్వహించి రిటైర్ కావడం పట్ల అభినందన తెలిపారు. రిటరైనవారిలో జోన్-1 లో జి.ఎమ్ నాయుడు, ఫిట్టర్ గ్రేడ్-1, ఎస్. పద్మనాభస్వామి మజ్దూర్, జోన్-2లో ఎన్.మల్లికార్జునరావు వర్క్ఇన్‌స్పెక్టర్ గ్రేడ్-4 ఉన్నారు. జివియంసిలో పని చేసి ఆనందంగా రిటైర్ అవడం కూడా ఒక అదృష్టంగా పేర్కొన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. .కార్యక్రమంలో ఏ.ఇ లు కుమారరాజు, సత్యనారాయణ, మేనేజర్ ముత్యాలరావు, సూపరింటెండెంట్ నరశింగరావు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లాభాల బాటలో ది ఆర్యాపురం కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ శంకరరావు



అమలాపురం : ది ఆర్యాపురం కో ఆపరేటివ్ బ్యాంకు రూ. 1030కోట్ల టర్నోవర్‌తో లాభాల బాటలో పయనిస్తుందని ఆ బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావు అన్నారు. స్థానిక బ్రాంచి కార్యాలయంలో ఖాతాదారుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. అనంతరం పాత్రికేయులు ఛైర్మన్ మాట్లాడుతూ ఇటీవల 2018 నాటికి 100 సంవత్సరాలు బ్యాంకు పూర్తి చేసుకుందని అన్నారు. రూ.350కోట్లు నుంచి రూ. 630కోట్లకు పెరిగిందని అన్నారు. ఐదేళ్లలో తమ పాలకవర్గం, అధికారులు, ఖాతాదారుల సహకారంతో విశేషమైన ప్రగతిని సాధించామని అన్నారు. తమ బ్యాంకు రూపే కార్డులు అందిస్తుందని, దేశంలో ఏ బ్యాంకు ఏటిఎం నుంచైనా డబ్బులు విత్ డ్రా చేసుకోవచ్చునని అన్నారు. కొత్తగా ఐదు బ్రాంచీలకు ఆర్బిఐకు దరఖాస్తు చేసుకున్నామని, గాజువాక, పిఠాపురం, విజయనగరం శ్రీకాకుళం, తుని బ్రాంచిల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 17 బ్రాంచిలు కలిగి ఉన్నామని, 97ఏళ్లలో తొమ్మిది బ్రాంచిలు ఉండగా, తమ మంల హయాంలో ఎనిమిది బ్రాంచిలను ప్రారంభించామని ఛైర్మన్ తెలిపారు. అంతేకాకుండా తమ - బ్యాంకు బ్రాంచీలకు సొంత భవనాలను నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. గుంటూరు నుంచి విశాఖపట్నం వరకూ తమ సేవలందిస్తున్నామని ఆయన వెల్లడించారు. తొలుత సమావేశంలో ఖాతాదారుల తమ సందేహాలను నివృత్తి చేసారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు పోలాకి సర్వేశ్వరరావు, పిల్లి శ్యామ్, ఎండి అబ్దుల్ ఫహీం, సూరంపూడి హరి, ఎస్.వి.రామకృష్ణ, బొబ్బిలి వి.వి.సత్యనారాయణ, సెక్రటరీ జి.సుధాకరరావు, బ్రాంచి మేనేజర్ వై.ఎస్.ఎన్.వి.సూర్యనారాయణతో పాటు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# అక్రమ కేసుపై పంచాయితీ కార్యదర్శుల ఆందోళన



కాకినాడ : రంగం పేట మండలం సింగంపల్లి గ్రామ కార్యదర్శి పాలాటి నూకరాజుపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ రాష్ట్ర పంచాయితీ కార్యదర్శుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జొన్నాడ నరసింహారావు కార్యదర్శి ఎస్.రాజ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 29న రంగంపేట మండలం సింగంపల్లి పంచాయితీ కార్యాలయంలో జరిగిన సంఘటనలో కార్యదర్శి పాలాటి నూకరాజుకు ఎటువంటి సంబంధం లేకపోయినా హత్యాయత్నం, ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసులు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేసారన్నారు. సింగంపల్లి గ్రామ కార్యదర్శికి వెంకటాపురం గ్రామ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు ఉన్నందున సంఘటన జరిగిన సమయంలో కార్యదర్శి నూకరాజు వెంకటాపురం పంచాయితీలో ఎన్నికల విధులు నిర్వర్తి స్తున్నట్లుగా పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు. ఎటువంటి విచారణ లేకుండానే కేసులు నమోదు చేయడం అప్రజా స్వామ్యమన్నారు. అనేక గ్రామ పంచాయితీలలో గ్రామ కార్యదర్శులు అదనపు విధులు నిర్వర్తిస్తున్నారని ,కార్యదర్శి పరోక్షంలో వేరొక కార్యాలయంలో జరిగిన సంఘటనకు బాధ్యుడ్ని చేయడం ఎంత వరకు సమం జసమన్నారు. వ్యవక్తిగత, ఉద్యోగ భద్రత లేని కారణంగా అదనపు బాధ్యతలు నిర్వర్తించలేమని రెగ్యులర్ పంచా యితీలలో మాత్రమే విధులు నిర్వర్తించాలని నిర్ణయించు కున్నామన్నారు. ఇన్‌చార్జి విధులనుండి తమను రిలీవ్ చెయ్యాలని డిమాండ్ చేసారు.సంఘటనపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, ఉద్యోగుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# త్వరలో దళిత ఉద్యోగుల సమస్యలపై సీఎంకు వినతి

కాకినాడ : రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ మోహనరెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దళిత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరుపున శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామని అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు త్వరలో ముఖ్యమంత్రి జగన్‌కు వినతి పత్రం అందించడం జరుగుతుందని మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు.సంఘ జిల్లా సమావేశం శుక్రవారం స్థానిక ఉడిపి లాడ్జిలో జరిగిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సీపీఎస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగులు,ఫెన్షన్ దారులకు ట్రెజరీ ద్వారా అమలు చేస్తున్న సిఎఫ్ ఎం ఎస్ చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని తద్వారా విశ్రాంత ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విధానం రద్దు చెయ్యాలన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ ,జూనియర్, డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న భోధనేతర సబ్బంది పోస్టులు భర్తీ చెయ్యాలని డిమాండ్ చేసారు.కాంట్రాక్టు ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలలో బిసి,ఎస్సీలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు.ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఆదేశాలు ఇవ్వాలన్నారు.త్వరలో 13 జిల్లాలోని మాల ఉద్యోగుల బృదం ముఖ్యమంత్రిని కలసి తమ సమస్యలు విన్న వించుకొంటామని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్.సూర్యనారాయణ, ఎం.కేశవరావు, వంశీ కృష్ణ, టి.ప్రకాష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేరేళ్ళమ్మ.అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజ



అన్నవరం : తూ.గో .జిల్లా అన్నవరంలో శ్రీ శ్రీ శ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా ఆలయ కమిటి అద్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6 గం. లకు అమ్మవారి ఆలయంలో అత్యంత వైభవంగా గ్రామ ముత్తైదువులతో 'కుంకుమ పూజ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది మహిళలు పాల్గొన్నారు.వీరికి ఆలయ కమిటీ తరుపున అమ్మవారి పసుపు,కుంకుమ,రవిక, గాజులు,పూజా సామగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, గ్రామస్థులకు పులిహొర,పాలు పంపిణీ చేశారు.

# విశ్వరూప్‌నకు అభినందనలు వెల్లువ



అమలాపురం : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం అసెంబ్లీగా విజయం సాధించిన పినిపే విశ్వరూప్‌నకు పలువురు అభినందనలు తెలియజేసారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు ఆయన స్వగృహానికి తరలివచ్చి అభినందనలు తెలియజేసారు. లక్కోజు వీర బ్రహ్మం, లక్కోజు సతీష్‌తో పాటు పలువురు పూలబొకేలు అందజేసి అభినందనలు తెలిపారు.

# సన్‌స్కూల్‌లో వేసవి క్రీడా శిక్షణా తరగతులు ముగింపు




భీమునిపట్నం : స్థానిక ది సన్ స్కూల్ మరియు హోటల్ బ్లిస్ సంయుక్తంగా ది సన్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన వేసవి శిక్షణా తరగతులు శుక్రవారం తో ముగిసాయి. ఇందులో యోగా నెట్ బాల్, షెటేల్, లలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఏరంగంలో నైనా ప్రతిభ కనబరిచిన వారికి ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు.ఈ శిక్షణా శిభిరంలో 80 మంది విధ్యార్థులకు రోజూ గుడ్లు బిస్కట్లు, బన్లు అందజేశారు. ప్రతిభావంతులుకు బహు మతులు అందజేసారు ఇందులో స్కూల్ ప్రిన్సిపల్ పి.అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు లక్ష్మి పాల్గొన్నారు.

# జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్యానికి ఈనేల బావులే సాక్ష్యం



మరమ్మతులకు నోచుకోని మోటర్లు నీళ్ల ట్యాంకు



చెత్తతో కూరుకుపోయిన నేల బావి

ములగాడ : మల్కాపురం గ్రామంలో యాదవ్ వీధిలో కొన్ని వందల సంవత్సరాల క్రితం ఊరు ప్రజలు అందరకూ తాగునీటిని అందించి దాహార్తిని తీర్చే ఈనెల బావులు ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యానికి నిరుపయోగంగా పడి ఉన్నాయి ఈ ప్రాంతంలో 3 బావులు ఎంతో పేరున్న ఈ ప్రాంతానికి ఈ బావులు మొన్నటివరకు ఉపయోగకరంగా ఉండేవి ఈ మధ్యకాలంలో బావుల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు ఆ బావుల్లో ఉన్న నీరును ఉపయోగించకపోవడంతో పూర్తిగా నీరు కలుషితమైంది గతంలో స్థానిక ప్రజలకు బావుల్లో ఉన్న నీరు పూర్తిగా ఉపయోగించే విధంగా అప్పటి కార్పొరేటర్ గంట్యాడ లక్ష్మి సహకారంతో బావుల్లో నుంచి మోటార్ వేసి వాటర్ ట్యాంకు ద్వారా ఈ ప్రాంత వాసులకు ఉపయోగపడేలా క ృషి చేసి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చారుకాలక్రమేనా ఈ బావులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అక్కడ మోటర్లు పూర్తిగా చెడిపోవడంతో అదేవిధంగా నీళ్ల ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరింది దీంతో స్థానిక ప్రజలు జీవీఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు ఈ సమస్యపై జివిఎంసి అధికారులు స్పందించిఈ బావులపై పేరుకుపోయిన చెత్తను తొలగించి అదేవిధంగా మోటార్లను యధావిధిగా మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తే ఈ ఎండాకాలంలో ఈ ప్రాంత ప్రజలకు దాహార్తిని తీర్చే సంజీవినిగా సేవలు అందిస్తారని పలువురు కోరుకుంటున్నారు




విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామివారిని దర్శించి ఆశీస్సులు అందుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖా కమీషనర్ వి.పద్మావతీ ఐఏఎస్...



ఎన్నికల అనంతరం విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామల అమ్మవారిని దర్శించి శ్రీచరణుల ఆశీస్సులు అందుకున్న పిఠాపురం వై.సీ.పీ. ఎమ్మెల్యే పెండెం దొరబాబు

## అదివారము టిడిపి నియోజకవర్గస్థాయిసమావేశం కార్యకర్తలుకు,నాయకులకు మాసవరపు పిలుపు



పరవాడ:పరవాడమండల మువెన్నెలపాలెంగ్రామంలోగల ఎసి కళ్యాణ మండపంలో అది వారము పెందుర్తి నియోజక వర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామనీ పరవాడ ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి మాజీ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి హజరుఅవుతారనీ అన్నారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గంలో గల నాయకులు,కార్యకర్తలు అదికసంఖ్యలో పాల్గొని విజయవంతముచేయాలనీ ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు కోరారు.

# పారిశుధ్య మెరుగుకు చర్యలు

రావికమతం : రావికమతంలో పారిశుద్యాన్ని మెరుగుపర్చడంపై పంచాయతీ అధికారులు దృష్టి సారించారు. రోడ్డు పక్కన పడేసిన చెత్త కుప్పలు, మురుగు కాలువల్లోని వ్యర్థాల తొలగింపు, పరిసరాలను శుభ్రపర్చడం వంటి చర్యలు చేపడుతున్నారు. పంచా యతీ కార్యదర్శి కృష్ణమోహన్ నేతృ త్వంలో సిబ్బంది డ్రైనేజీల్లో వ్యర్థా లను తొలగించి వాటిని శుభ్రపర్చే కార్యక్రమం చేపట్టారు.

# గుడిసెలో నివాసం..సైకిల్‌పై ప్రయాణం

## కేంద్రమంత్రి ప్రతాప్ చంద్ర సారంగి జీవన శైలి ఇది!



మండల స్థాయి ప్రజా ప్రతినిధులే ఖరీదైన కారుల్లో తిరిగే ఈ రోజుల్లో.. కేంద్ర మంత్రి సైకిల్ మీద తిరుగుతున్నారంటే నమ్మగలరా! ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులు పెద్ద పెద్ద భవంతుల్లో నివసించే ప్రస్తుత కాలంలో..ఆయన నివాసం పైకప్పు కూడా సరిగా లేని పూడి గుడిసె అని చెబితే ఆశ్చర్యంగా ఉందా! మామూలుగా ప్రజా ప్రతినిధులంటే ఎంత వైభోగం, మరెంత వైభవం.. వాహన శ్రేణి, జెడ్ ప్లస్ సెక్యూరిటీ, చిటికేసి పిలిస్తే ముందుకు వచ్చే వ్యక్తిగత సహాయకులు, ఇంటి నిండా పనివాళ్లు..కానీ ఈయనకు వద్ద అవేవీ కనిపించవు. ఉన్న ఒక్కగానొక్క సైకిల్ ఈయనకు ఐరావతం. ఆయన చుట్టూ ఉండే పిల్లలు ఈయనకు జెడ్ ప్లస్ సెక్యూరిటీ కంటే ఎక్కువ. వెదురు కర్రలతో నిర్మించుకున్న ఇల్లే ఇంద్రభవనం. అందులో ఉండే ఒక్కగానొక్క లాంతరు ఎల్ఈడీ లైట్‌కి ఏ మాత్రం తీసిపోదు. ఇక ఈయన స్నానపానాలు చేసేది చేతి పంపు వద్ద.. సంధ్యా సమయం అయితే నదుల్లో..ఇదీ ఆయన జీవన శైలి. ప్రధాని మోదీ సర్కారులో స్థానం సంపాదించి అతి సామాన్య జీవితం గడుపుతున్న ప్రతాప్ చంద్ర సారంగి గురించి మరికొన్ని ఆసక్తికర అంశాలు...

**ఒడిశా మోదీ..**

ఒడిశాలోని బాలాసోర్‌కు చెందిన సారంగిని అందరూ ఒడిశా మోదీ అని పిలుస్తుంటారు. స్వతహాగా సామాజిక కార్యకర్త అయిన సారంగి భాజపాలో చేరి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004 నుంచి 2014 వరకు నీలగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 2014 ఎన్నికల్లో బాలాసోర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో మళ్లీ అదే స్థానం నుంచి పోటీ చేసి బిజు జనతా దళ్ అభ్యర్థి రబీంద్ర కుమార్ జేనపై 12,956 ఓట్ల తేడాతో గెలుపొందారు. నిరాడంబరత, అత్యంత సాధారణ జీవన శైలితో ప్రధాని నరేంద్ర మోదీని మెప్పించిన సారంగి..సూక్ష్మ, మధ్య పరిశ్రమల శాఖతో పాటు పాడి పరిశ్రమల శాఖల సహాయ మంత్రిగా అవకాశం దక్కించుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి సారంగి అంటే ప్రత్యేకాభిమానం. ఒడిశాకి ఎప్పుడు వచ్చినా ఆయనని కలవకుండా వెళ్లరు.

**జీత భత్యాలు ప్రజాసేవకే..**


సారంగి బ్రహ్మచారి. ఈయన తల్లి అనారోగ్యం కారణంగా గతేడాది మరణించారు. ప్రభుత్వం ఇచ్చే వేతనం, ఇతర అభివృద్ధి నిధులన్నీ గిరిజన ప్రాంతాల్లోని మారుమూల పల్లెల రోడ్ల నిర్మాణానికి, నిరుపేదల పిల్లల చదువులకు వినియోగిస్తారు. కొంత భాగం స్వచ్ఛంద సంస్థలకు కేటాయిస్తారు. ఆయన నివసించే ప్రదేశంలో ఎవరేది పెట్టినా తింటారు. ఇంటి ముందు ఉన్న నవారు మంచంలోనే నిద్ర పోతారు. ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు హొటళ్లలో బస చేయడం వంటి అలవాట్లు లేవు. చెట్టే హొటల్ గది. నేల తల్లే పట్టు పాన్పు. నిజాయతీగా ఉండే వాళ్లు ఎప్పుడూ ఒక మెట్టు పైనే ఉంటారనడానికి నిలువెత్తు నిదర్శనం సారంగి. ఎప్పుడు చూసినా తెల్లటి పైజామా, ప్యాంటు, భుజానికి ఓ సంచీ, కాళ్లకు తోలు చెప్పులు, గుబురు గడ్డంతో కనిపిస్తారు. సైకిల్‌పై తిరుగుతూ ప్రజలతో మమేకం కావడం, పిల్లలతో ఆడుకోవడం ఈయన వ్యాపకం.



**ఎన్నికల ప్రచారం సాగిందిలా..**

సాధారణంగా ఎన్నికల్లో పోటీ చేయాలంటే చేతిలో ఎంతో కొంత డబ్బు ఉండాలి. ఇక ఎంపీగా పోటీ చేయాలన్నది చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అధికారికంగా కాకపోయినా అనధికారికంగానైనా రూ. కోట్లు ఖర్చు పెట్టాలి. కార్యకర్తలకు సౌకర్యాలు, ప్రచార వాహనాలు, ఇలా ఎన్నో ఖర్చులు ఉండనే ఉంటాయి. కానీ ఈయన వీటి జోలికి పోలేదు. తాను నమ్మిన జనాన్ని నిజాయతీగా ఓట్లేయమని అడిగారు. ప్రచారానికి ఏసీ బస్సులు, అన్ని సౌకర్యాలున్న వాహనాలు ఉపయోగించలేదు. కొంత దూరం సైకిల్ మీద తిరిగి ప్రచారం చేశారు. దూరంగా ఉన్న ప్రాంతాల్లో ఆటోలో వెళ్లి ప్రచారం చేశారు. ఈ నిరాడంబరతనే బాలాసోర్ ప్రజలు మెచ్చారు. గతంలో ఓడిపోయినప్పటికీ ఈసారి మాత్రం సారంగికే పట్టం కట్టారు. ఏదేమయినప్పటికీ మంత్రులంటే విపరీతమైన హంగులతో, విలాసవంతమైన జీవితం గడుపుతున్న ఈరోజుల్లో ఇలాంటి కేంద్ర మంత్రి ఉండటం నిజంగా మెచ్చుకోదగిన అంశమే.





# రివ్యూ: ఫలక్‌నుమా దాస్



తెలుగు సినిమా మూస ధోరణి నుంచి ఇప్పుడిప్పుడే బయట పడుతోంది. వాస్తవికతని ఎక్కువగా నమ్ముకుంటోంది. జనాలకూ అదే నచ్చుతోంది. నటన, సన్నివేశాల చిత్రీకరణ, పాత్రల స్వభావం, లొకేషన్లు ఇలా ప్రతీ విషయంలోనూ వాస్తవికత ప్రతిబింబించడం కూడా ఓ ట్రెండ్ అయ్యింది. దాన్ని అనుసరించిన చిత్రం 'ఫలక్‌నుమా దాస్'. 'అంగమలై డైరీస్' అనే ఓ మలయాళ చిత్రానికి రీమేక్ ఇది. దానికి తెలంగాణ నేటివిటీ జోడించే ప్రయత్నం చేశారు. మరి అదెంత వరకు సఫలీకృతం అయ్యింది? దాసు మెప్పించాడా?చూద్దాం.

కథేంటి: శంకరన్న అనే లోకల్ గుండాని చూసి తాను కూడా అలా అవ్వాలని చిన్నప్పటి నుంచీ కలలు కంటుంటాడు దాసు (విశ్వక్ సేన్). ఫలక్‌నుమాలో ఓ గ్యాంగ్ ని వేసుకుని తిరుగుతుంటాడు. గొడవలూ, కొట్లాటలూ అంటూ ప్రతీ రోజూ బిజీనే. డిగ్రీ తప్పిన దాసు... తన స్నేహితులతో కలిసి మటన్ వ్యాపారం మొదలెడతాడు. అయితే... అదే వ్యాపారం చేస్తున్న ఇద్దరు రౌడీ బ్రదర్స్‌తో వైరం మొదలవుతుంది. అక్కడి నుంచి దాసుకి కష్టాలు మొదలవుతాయి. అనుకోకుండా ఓ హత్య కేసులో ఇరుక్కుంటాడు దాసు. ఆ కేసు నుంచి బయటపడాలంటే రూ.25 లక్షలు అవసరం అవుతాయి. ఆ డబ్బు సంపాదించడానికి రకరకాల మార్గాలు ఎంచుకుంటాడు. అవన్నీ తనకు కొత్త తలనొప్పుల్ని, శత్రువుల్నీ తెచ్చిపెడుతుంది. వాటి నుంచి దాసు ఎలా బయటపడ్డాడు? చివరికి ఏమైందన్నదే కథ.

ఎలా ఉంది: విశ్వక్ సేన్ మలయాళం సినిమాని ఉన్నది ఉన్నట్టుగా అనుసరించేశారు. ఆఖరికి కొన్ని డైలాగులు కూడా తర్జుమా చేసేసుకున్నారు. కాకపోతే... ఆ కథని తెలంగాణ నేపథ్యానికి చక్కగా అన్వయించుకున్నాడు. తొలి సన్నివేశం నుంచే కెమెరా ఫలక్‌నుమా గల్లీల్లో తిరుగుతుంటుంది. అక్కడి జీవిన విధానం, మాట తీరు, దందాలు నడిచే పద్ధతి, కుర్రాళ్ల అలవాట్లూ వీటిపై ఫోకస్ చేసుకుంటూ వెళ్లారు. 'ఫలక్‌నుమాదాస్'లో పెద్దగా కథ ఉండదు.

దాసు అనే కుర్రాడి జీవితంలో వివిధ దశలు, వాటిని దాటుకొచ్చిన పద్ధతి, పడిన ఇబ్బందులు, చేసిన అల్లరే కనిపిస్తాయి. మాటకు మాట, దెబ్బకు దెబ్బ తీసే కుర్రాడి కథ ఇది. మందు కొట్టడం, అడ్డొచ్చినవాళ్లని కొట్టడం ఇదే దాసు గ్యాంగ్ చేసే పనులు. తొలి సన్నివేశాల్లోనే దాసు గ్యాంగ్ ఏం చేస్తుందనేది చూపించేశారు. అయితే మాటి మాటికీ కొట్టుకోవడాలే కనిపిస్తుంటాయి. దాసుకి ఒకటి కాదు, మూడు ప్రేమకథలు. అయితే ఏ ప్రేమకథా గట్టెక్కదు. స్నేహితుల గ్యాంగ్‌లో అంతమంది ఉన్నా ఏ పాత్రా ప్రత్యేకంగా కనిపించదు. ప్రతీ సన్నివేశంలోనూ మందు, మటనూ కనిపిస్తుంటాయి. మాస్ గోల ఎక్కువ. అయినా సరే, ప్రథమార్ధం పాసైపోతుంది. ద్వితీయార్ధం మాత్రం నడక తప్పింది.

స్క్రీన్ ప్లే ఆర్డరంటూ లేకుండా... ఏవేవో కొన్ని సన్నివేశాలు వచ్చి పడిపోతుంటాయి. అందులో చాలా సన్నివేశాలు సుదీర్ఘంగా సాగుతాయి. వాటిలో కొన్ని సన్నివేశాలు తప్పించినా కథ అర్థం కాకుండా పోదు. కాలయాపన తప్ప... కొన్ని సీన్లకు ప్రత్యేకమైన ప్రయోజనం ఏమీ కనిపించదు. క్లైమాక్స్‌లో మాత్రం దర్శకుడు ఓ ప్రయోగం చేశాడు. 13 నిమిషాల సుదీర్ఘమైన సన్నివేశాన్ని ఒకే ఒక్క షాట్‌లో తెరకెక్కించాడు. అది నిజంగా సాహసమే. అక్కడక్కడా కొన్ని మెరుపులు, తెలంగాణ భాషలోని సొగసు, నటీనటుల ప్రతిభ.. ఇవి మినహాయిస్తే.. 'ఫలక్‌నుమా దాస్' ఏ విషయంలోనూ మెప్పించలేకపోయాడు.

ఎవరెలా చేశారు: వాస్తవికతని ప్రతిబింబించాలనుకున్న సినిమా ఇది. నటనలోనూ అదే కనిపిస్తుంది. ఏ పాత్రా నటిస్తున్నట్టు అనిపించదు. విశ్వక్ సేన్ నటుడిగా మెప్పిస్తాడు. తన బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ బాగున్నాయి. కథానాయికలు ముగ్గురున్నా ఏ ఒక్కరినీ గుర్తు పెట్టుకోలేం. స్నేహితుల బృందం, రౌడీ గ్యాంగ్ ఇలా ఎవరి గురించి చెప్పుకొన్నా పాత్రానుసారం నటించారు. కాకపోతే లెక్కకు మించిన పాత్రలుంటాయి. అవన్నీ రిజిస్టర్ కావడం కష్టం. చాలా రోజుల తరవాత ఉత్తేజ్‌కి మంచి పాత్ర పడింది.

దర్శకుడు తరుణ్ భాస్కర్ నటన ఓ స్పెషల్ ప్యాకేజీ లాంటిది.

కెమెరా టేకింగ్ విషయంలో, నేపథ్య సంగీతం విషయంలో ప్రత్యేకత కనబరిచిందీ సినిమా. మాటలు అక్కడక్కడా బాగున్నాయి. హైదరాబాదీ సంస్కృతి, ఇక్కడి దందాలు, గ్యాంగ్‌ల గురించి బాగానే చూపించారు. నిడివి ఎక్కువ అవ్వడం, వినోదం పాళ్లు తక్కువ కావడం ప్రతికూలాంశాలు.

# చిత్రభాను

# రివ్యూ: ఎన్జీకే



**కోలీవుడ్‌తోపాటు టాలీవుడ్‌లోనూ మంచి మార్కెట్ ఏర్పరచుకున్న తమిళ స్టార్ సూర్య. గత కొన్నేళ్లుగా ఆయన సినిమాలు తెలుగులోనూ విడుదల అవుతున్నాయి. ప్రేక్షకులు కూడా సూర్యను ఆదరిస్తున్నారు. తొలి తెలుగు సినిమా 'ఫిదా'తోనే అందరి దృష్టిని ఆకర్షించారు సాయిపల్లవి. ఆమె, సూర్య జంటగా నటించిన సినిమా 'ఎన్జీకే' శుక్రవారం విడుదలైంది. ఇందులో రకుల్ ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించారు. మరి ముగ్గురు స్టార్స్ నటించిన ఈ సినిమా ఆకట్టుకుందా? సూర్య తన ఖాతాలో మరో హిట్ వేసుకున్నారా?**

కథేంటంటే: నంద గోపాల్ కృష్ణ అలియాస్ ఎన్జీకే (సూర్య) ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ చేసిన యువకుడు. కార్పొరేట్ సంస్థలో ఉద్యోగాన్ని వదిలిపెట్టి ఊళ్లోనే ఆర్గానిక్ వ్యవసాయాన్ని మొదలుపెడతాడు. తనతో పాటుగా మరికొద్దిమంది యువకులు కూడా ఆ బాటలోనే నడుస్తుంటారు. గోపాలంగా అందరికీ చేదోడువాదోడుగా ఉంటూ ఊళ్లోవాళ్ల సమస్యల్ని కూడా తీరుస్తుంటాడు. దాంతో ఎన్జీకేకి మంచి పేరొస్తుంది. అతని ఆర్గానిక్ వ్యవసాయం వల్ల స్థానిక ఎమ్మెల్యే ఆదాయానికి గండి పడుతుంది. దాంతో ఆర్గానిక్ వ్యవసాయాన్ని దెబ్బకొడతాడు. క్రమంగా ఎన్జీకేని కూడా స్థానిక ఎమ్మెల్యే తన పార్టీలోకి చేర్చుకుని, అతన్ని తన సహాయకుడిగా చేర్చుకుంటాడు. తన వ్యక్తిగత పనులు చేయించుకుంటూ కక్ష తీర్చుకోవడం మొదలుపెడతాడు. బాగా చదువుకున్న ఎన్జీకే ఎమ్మెల్యేకి సహాయకుడిగా పనిచేస్తూనే, రాజకీయం ఎలా నేర్చుకున్నాడు? అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్జీకేని, అతని కుటుంబాన్ని ఎందుకు అంతం చేయాలనుకున్నారు? రాజకీయాల్లో ఎన్జీకే లక్ష్యం నెరవేరిందా, లేదా? అతని ప్రయాణంలో గీత కుమారి (సాయిపల్లవి), వనిత (రకుల్ ప్రీత్ సింగ్) పాత్ర ఏమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.




ఎలా ఉందంటే: ఒక సామాన్య యువకుడు రాజకీయ రణరంగంలో ఎత్తులు, పైఎత్తుల్ని దీటుగా ఎదుర్కొంటూ ఎదిగిన వైనమే ఈ చిత్ర కథ. దక్షిణాదిలో ఈ తరహా కథలు చాలానే తెరపైకొచ్చాయి. సెల్వ రాఘవన్ తన మార్క్ స్క్రీన్‌ప్లేతో కొత్తగా ఆ కథని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఆయన కథ పరంగా కానీ, కథనం పరంగా కానీ ప్రేక్షకులపై ఏ మాత్రం ప్రభావం చూపించలేకపోయారు. ఆరంభం నుంచి చివరి వరకు సూర్య హుషారైన నటన, ఆయన ఇమేజే సినిమాకి దిక్కైంది. కిందిస్థాయి రాజకీయాల నుంచి ఈ కథ మొదలవుతుంది. క్రమంగా పైస్థాయి రాజకీయాల్ని ప్రతిబింబిస్తూ సాగుతుంది. పాత్రల పరిచయానికి, కథ కుదురుకోవడానికి చాలా సమయం పడుతుంది. దాంతో సన్నివేశాలు సాగదీతగా అనిపించినప్పటికీ.. ఎన్జీకే కుటుంబ నేపథ్యం, లోకల్ రాజకీయాలు ప్రేక్షకులకు కాస్త కాలక్షేపాన్నిచ్చాయి. కానీ ద్వితీయార్థంలో చెప్పాల్సిందేమీ లేకపోవడం, కథనంలో సత్తా లేకపోవడంతో సన్నివేశాలన్నీ సాగదీతగా మారిపోయి శుభం కార్డు ఎప్పుడు పడుతుందా అని ఎదురు చూసేలా చేస్తాయి. ఒక ఎమ్మెల్యే స్థానికంగా పలుకుబడి కలిగిన యువకుడిని ఎలా తన దారిలోకి తెచ్చుకుంటాడు? ఎమ్మెల్యే, అతని అనుచరుల జీవితాలు ఎలా ఉంటాయి? హైకమాండ్ దగ్గర ఎలా నడుచుకుంటుంటారనే విషయాలు కాస్త ఆసక్తికరంగా చెప్పారు. మినహా ఇందులో కొత్త విషయాలేమీ లేవు. కథానాయకుడి ఎదుగుదలని కూడా సరిగ్గా తెరపై ఆవిష్కరించలేకపోయారు దర్శకుడు. ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాని ఓ యువకుడు... ఏకంగా రాజకీయ పార్టీ పెట్టి తమ స్థానాలకి ముప్పు తెస్తాడని ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు భయపడుతూ అతన్ని అంత మొందించే ప్రయత్నం కథకి ఏమాత్రం అతకలేదు. సేంద్రీయ వ్యవసాయం, దేశం భవిష్యత్తు అంటూ తన ప్రయాణం మొదలుపెట్టిన కథానాయకుడు చివరి వరకు రాజకీయ ఎత్తులతోనే కాలక్షేపం చేస్తాడు తప్ప... తన లక్ష్యంపైకి మాత్రం దృష్టిపెట్టడు. ఇలా సినిమాలో లాజిక్‌ని పట్టించుకోకుండా తెరకెక్కించిన సన్నివేశాలు చాలానే ఉన్నాయి. కథానాయికల పాత్రలు కూడా బలంగా లేవు. సూర్య, సాయిపల్లవి మధ్య సన్నివేశాలు పండలేదు. బలమైన ప్రతినాయకుల పాత్రలు లేకపోవడంతో భావోద్వేగాలు కూడా పండలేదు. ఇందులోని పాత్రలు, కథా నేపథ్యం తెలుగులో విజయవంతమైన 'నేనే రాజు నేనే మంత్రి' సినిమాని గుర్తు చేస్తాయి.

ఎవరెలా చేశారంటే: సూర్య నటనే చిత్రానికి ప్రధాన ఆకర్షణ. ఆయన ఎన్జీకే పాత్రలో ఒదిగిపోయారు. నేర్చుకుంటాను సర్... అంటూ రాజకీయాల్లోకి కొత్తగా అడుగుపెట్టిన ఓ యువకుడిగా చక్కటి అభినయం ప్రదర్శించారు. భార్య పాత్రలో సాయిపల్లవి నటించారు. ఆమె పాత్రలో సహజత్వం ఆకట్టుకున్నా... ఆ పాత్రని తీర్చిదిద్దిన విధానమే మెప్పించదు. రకుల్‌ప్రీత్ సింగ్ పాత్ర పరిధి తక్కువే. కానీ ఆమె ఉన్నంతలో చక్కటి అభినయం ప్రదర్శించారు. ఇక మిగిలిన పాత్రల గురించి చెప్పుకోవల్సిందేమీ లేదు. సాంకేతికంగా సినిమా బాగుంది. యువన్ శంకర్ రాజా సంగీతం, శివకుమార్ విజయన్ కెమెరా పనితనం సినిమాకి ప్రధాన బలాలుగా నిలిచాయి. మామూలు కథల్ని సైతం తనదైన కథనంతో కట్టిపడేసే సెల్వ రాఘవన్ పనితనం ఈ సారి తేలిపోయింది. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.



## వరల్డ్ నో టొబాకో డే

# పొగాకు ఊపిరితిత్తులకు అనారోగ్యం




విశాఖపట్నం : ఈ సందర్భంగా నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాంలో బాగంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి గాను ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించబడినది . మే 31వ తేదిన ర్యాలీ, ఈ సందర్భంగా విశాఖపట్నం ఆఫీస్ నుండి సత్యం కూడలి, రామా థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించబడింది. ప్రపంచ వ్యాప్తంగా నియంత్రించ గలిగే వ్యాధులు ఎక్కువుగా పొగాకు ఉత్పతుల వలన సంబవిస్తున్నాయి. .పొగరాయుళ్ల సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం కోటీ ఎనభై లక్షలు. గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే ప్రకారం పొగ తాగే వారిలో ఎక్కువ శాతం ఆంధ్రప్రదేశ్‌లో (14.2 శాతం) ఉన్నారు , పొగతాగే వారి కనిష్ట వయసు 17 ఏళ్లు కాగా.. గుట్కా, పాన్ మసాలాలు పదిహేనేళ్ల వయసు నుంచే మొదలెడుతున్నట్టు వెల్లడైంది. తెలుగు రాష్ట్రాల్లో పొగతాగే వారు, గుట్కాలు వాడే వారు ఎంత ఎక్కువగా పెరుగుతున్నారో.. అంత తీవ్ర స్థాయిలో క్యాన్సర్ బాధితులూ పెరిగిపోతున్నారు. పొగాకు వ్యతిరేక దినోత్సవంలో భాగంగా జూన్ 1 వ తేది నుండి 15 రోజులు వరకు అనేక కార్యక్రమాలు జరపనున్నారు. పొగాకు ఉత్పత్తులపై హెచ్చరిక లున్నా నామమాత్రంగా కూడా లెక్కచేయడం లేదని తేటతెల్లమైందని వివరించారు .

ఈ క్రింది విషయాలు సూచనలు అందరు తెలుసుకోనునట్లు చేయవలసిన భాద్యత ప్రతి పౌరుని పై ఉంది :

1. అన్ని రకాల పొగాకు ఉత్పతులు ప్రాణంతకం . 2. ఎంత తక్కువ పరిమాణం లో తీసుకున్న అది ఆరోగ్యానికి మంచిది కాదు . 3. బీడిలు కూడా సిగరెట్ లు వలె ఆరోగ్యానికి హానికరం . 4. పాక్షికముగా పొగ త్రాగే వ్యక్తులు కూడా ప్రాణాంతక వ్యాదులకు గురు అవుతారు . 5. పొగాకు నమలడం వలన అనేక వ్యాదులతో పాటు నోటి కాన్సర్ కు కూడా గురి అవుతారు.

మీ యొక్క పరిసరాల్లో పొగాకు వాడకాన్ని వ్యతిరేకించండి. పొగాకు ఉత్పత్తులు వాడుట వలన కలిగే అనర్ధాలను చర్చించి వాటి వాడకాన్ని అరికట్టడం పై జరుగుతున్న కార్యక్రమాల్లో యువతీ యువకులను కూడా బాగాస్వాములను చేయాలని అదనపు సంచాలకులు డా. గీతా ప్రసాదిని కోరారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర అదనపు సంచాలకులు వైద్య మరియు ఆరోగ్య శాఖ డా.గీతా ప్రసాదిని, డా. తిరుపతి రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం జెండా ఊపి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.రమేష్, డా.వినోద్, డా.వసుంధర, డా.జీవన్ రాణి, డా.చంద్ర శేఖర్, డా.శ్రీధర్, డా.కళ్యాణ్ ప్రసాద్ ఇతర వైద్యులు, ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం నుండి ప్రతినిధులు మరియు నర్సింగ్ స్టూడెంట్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డీరేట్లలో పావుశాతం కోత ఉండొచ్చు!

### విశ్లేషకుల అంచనా

ముంబయి: మార్చి త్రైమాసికంలో ఆర్థిక వృద్ధి నెమ్మదించే అవకాశాలు ఉండటంతో జూన్ సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లను తగ్గించ వచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి సంబంధించి ఆర్థిక వృద్ధి గణాంకాలు శుక్రవారం వెలువడనున్నాయి. ఈ త్రైమాసికంలో ఆర్థిక వృద్ధి ఏడు త్రైమాసికాల కనిష్ఠానికి 6.1శాతంగా నమోదయ్యే అవకాశాలు న్నాయని డీబీఎస్ గ్రూప్ రీసెర్చ్ తమ అధ్య యనంలో పేర్కొంది.

ఈ నేపథ్యంలో కీలక వడ్డీరేట్లు తగ్గొచ్చని అంచనా వేస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ ఆర్‌బీఐ రెండో ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష జూన్‌లో జరగనుంది. జూన్ 6న సమీక్ష నిర్ణయాలను కేంద్రబ్యాంకు వెల్లడిస్తుంది. లోక్‌సభ ఫలితాల తర్వాత జరిగే తొలి సమీక్ష కావడంతో దీనిపై ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్వైమాసిక సమీక్షల్లో 25 బేసిస్ పాయింట్ల చొప్పు న ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను తగ్గించింది. దీని ప్రకారం.. ప్రస్తుతం రెపో రేటు 6శాతంగా ఉంది.

జూన్‌లోనూ వడ్డీరేట్ల కోత చేపడితే.. ఈ ఏడాదిలో వరుసగా మూడు సార్లు వడ్డీరేట్లను తగ్గించినట్లవుతుంది. అదే జరిగితే రెపో రేటు 5.75శాతానికి తగ్గుతుంది. మరోవైపు సార్వత్రిక ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ఘన విజయం కూడా వడ్డీరేట్ల కోతకు ఓ కారణ మయ్యే అవకాశముందని కొటక్ మహీంద్రా బ్యాంక్ అధ్యక్షుడు శాంతి ఏకాంబరం అన్నారు.






## ప్రముఖ ఆర్థోసర్జన్

# 'నీట్' సుబ్బారావు మృతి పట్ల పలువురి సంతాపం



- శోకతప్త హృదయాలతో బంధు, వైద్యరంగం ప్రముఖులు
- విమ్స్ వ్యవస్థాపకునిగా వైద్యరంగానికి కీర్తిప్రతిష్టలు
- భారత నౌకాదళానికి విశిష్ట సేవలు

## నేడు అంత్యక్రియలు



విశాఖ సిటీ : సమైక్య రాష్ట్రంలో వైద్యరంగంలో విశిష్టమైన సేవలందించి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు సంపాదించుకుని విశాఖ కీర్తిని దశదిశలా వ్యాపింపచేసిన ప్రముఖ ఆర్థో సర్జన్ కే.వి. సుబ్బారావు ('నీట్' సుబ్బారావు) మృతిపట్ల వైద్యరంగ ప్రముఖులు, బంధు మిత్ర గణం ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైద్యరంగానికి సుబ్బారావు అందించిన విశిష్ట సేవలు, వివిధ హెూదాల్లో ప్రజలకు అందించిన వైద్య సేవలు పలువురికి ఆదర్శంగా నిలిచే అతని వ్యక్తిత్వం మరువలేనిది. అతని అకాలమరణానికి వైద్య సిబ్బంది బాధాతప్త హృదయాలతో శోకిస్తున్నారు. ఆంధ్రా కళాశాల విద్యార్థిగా ప్రారంభమైన సుబ్బారావు ఇంతింతై.. వటుడింతై అన్న చందాన ఎదిగి, వైద్య వృత్తిపట్ల అంకిత భావం కలిగి, ప్రభుత్వ వైద్యునిగా పేరు సంపాదించి, కెజిహెచ్ ఆర్ఎంఓగా చెరగని ముద్ర వేసుకున్నారు. అనతికాలంలో సూపరింటెండెంట్‌గా ఆర్సీడీ ఆసుపత్రిలో పని చేసి, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల నుంచి వైద్యరంగానికే వన్నెతెచ్చి విధినిర్వ హణలో అనేక అవార్డులు, రివార్డులు పొందారు. తిరుపతి బర్డ్ ఆసుపత్రి, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రుల్లో ఆయన చేసిన సేవలకుగాను దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్థాపన బాధ్యతలు అప్పగించారు. ఇది డాక్టర్‌గారి జీవితంలో, విశాఖ చరిత్రలోనే ఒక అపురూప ఘట్టంగా మిగిలిపోయింది.

కేవలం వైద్య రంగంద్వారా ప్రజలకు సేవలం దించడమే కాకుండా దేశానికి కూడా విశిష్టమైన సేవలందించి తగిన గుర్తింపు పొందారు.

భారత నౌకాదళ శిక్షణ ఆయన వ్యక్తిత్వానికే మంచి గుర్తింపు తెచ్చింది. ఆనాటి భారత రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్ కలాంవంటివారి ప్రశంసలు కూడా డాక్టర్‌గారి కీర్తికిరీటంలో తురాయి.

ఎన్‌సీసీ ఆఫీసర్ హెూదాలో అధికారులకు కవాతు చేసే అరుదైన అదృష్టాన్ని పొందడం ఆయన సొంతం.

ఇంతటి ఘన చరిత్ర కలిగిన మహనీయుడు భౌతికంగా మన మధ్య లేకపోవడం వైద్య రంగానికి తీరని లోటని పలువురు దుఃఖిస్తున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని విచారిస్తు న్నారు.

డాక్టర్‌గారి భౌతికకాయానికి నగర రాజకీయ, వ్యాపార, వైద్య రంగ ప్రముఖులు నివాళు లర్పిస్తున్నారు.



భారత నౌకాదళంలో డాక్టర్ కెవి సుబ్బారావు చేసిన సేవలకుగాను ఆనాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం నుంచి ప్రతిభా అవార్డును స్వీకరిస్తున్న దృశ్యం ( ఫైల్ ఫోటో )



వైద్యరంగంలో ఎనలేని సేవలు చేసిన డాక్టర్ సుబ్బారావుకు విమ్స్ బాధ్యతలు అప్పగిస్తున్న సందర్భంలో ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న డాక్టర్ కె.వి. సుబ్బారావు ( ఫైల్ ఫోటో )

## ఆడుతూ.. పాడుతూ..

# విండీస్ విజయం



నాటింగ్‌హామ్: ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో మరో ఏకపక్ష మ్యాచ్. పాకిస్థాన్, వెస్టిండీస్ పోరు సైతం చప్పగానే సాగింది. పాక్ నిర్దేశించిన 106 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని విండీస్ 13.4 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి సునాయాసంగా ఛేదించింది. ఛేదనలో క్రిస్‌గేల్ (50; 34 బంతుల్లో 6x4 3x6) అద్భుత అర్ధశతకంతో చెలరేగాడు. వెన్నునొప్పి వేధిస్తున్నా భారీ సిక్సర్లు బాదేశాడు. అతడికి తోడుగా నికోలస్ పూరన్ (34; 19 బంతుల్లో 4x4, 2x6) కళ్లు చెదిరే బౌండరీలతో అలరించాడు. అంతకు ముందు పాక్‌ను ఒషాన్ థామస్ (4/27), జాసన్ హోల్డర్ (3/42), ఆండ్రీ రసెల్ (4/2) భారీ దెబ్బకొట్టారు.

### ఆడుతూ.. పాడుతూ..

స్వల్ప లక్ష్యాన్ని విండీస్ సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ క్రిస్‌గేల్ అర్ధశతకంతో అదరగొట్టాడు. చక్కని బంతుల్ని గౌరవించిన అతడు అందివచ్చిన బంతుల్ని మాత్రం స్టాండ్స్‌లో పెట్టేశాడు. వెన్ను నొప్పి వేధిస్తున్నా గేల్ పట్టుదలగా ఆడటం గమనార్హం. మరో ఓపెనర్ షైహోప్ (11) జట్టు స్కోరు 36 వద్ద ఆమిర్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. పది పరుగుల వ్యవధిలోనే ఆమిర్‌కే డారెన్ బ్రావో (0) బలయ్యాడు. అయితే నికోలస్ పూరన్ భారీ సిక్సర్లు, బౌండరీలో చెలరేగి విజయం అందించాడు. షిమ్రన్ హెట్‌మైయిర్ (7) అతడికి తోడుగా నిలిచాడు. పాక్ బౌలర్లలో మహ్మద్ ఆమిర్ 3/26 ఆకట్టుకున్నాడు.

### షార్ట్‌పిచ్ బంతులకు విలవిల

మొదట బ్యాటింగ్ చేసిన పాక్‌ను విండీస్ బౌలర్లు విలవిల్లాడించారు. ఒక్కరు సైతం 30 స్కోరు చేయలేదు. ఫకర్ జమాన్ (22; 16 బంతుల్లో 2x4, 1x6), బాబర్ ఆజామ్ (22; 33 బంతుల్లో 2x4) టాప్ స్కోరర్లు. జట్టు స్కోరు 17 వద్దే ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (2)ను కాట్రెల్ బోల్తా కొట్టించాడు.

# 100 మంది నిరుపేదలకు బట్టలు పంపిణి

### అంతర్జాతీయ ఈవెంట్ మేనేజర్స్ డే సందర్భంగా వీ టీమ్ చైర్మన్ వీరుమామ



విశాఖపట్నం : ప్రతి సంవత్సరం మే 31 న అంతర్జాతీయ ఈవెంట్ మేనేజర్స్ డే గా జరుపుకుంటారని, మాకు ఇంత పేరు, ప్రఖ్యాతలు ఇచ్చి, పెద్ద చేసిన విశాఖ ప్రజలకు, మీడియా మిత్రులకు ఎప్పుడు రుణపడి ఉంటామని, ఇప్పుడు మేము దేశమంతా ఎన్ని ఈవెంట్స్ నిర్వహించినా విశాఖలో ఈవెంట్స్‌కు ఎప్పుడు ఉండే ఆదరణ ప్రత్యేకమైనది ,మనకి వచ్చిన దాంట్లో ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం 100 మంది నిరుపేదలకు, ముఖ్యంగా రోడ్ల పైన నివసించే వారికి కొత్త బట్టలు ఒక్కో జత చొప్పున తమ సంస్థ నుండి పంచుతున్నామని వివరించారు. అలాగే తమ సంస్థ ద్వారా చేసే వైద్య శిబిరాలు ఈ నెల నుండి ప్రతి 15 రోజులకు ఉండేలా రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. ఈవెంట్ మేనేజర్స్ డే సందర్భంగా తమ తోటి ఈవెంట్ మేనేజర్స్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీ టీమ్ సిబ్బంది మరియు వీరుమామ అభిమానులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com